

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం


సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 457 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 26 జూన్ 2025 | వెల : 4/-

## సెప్టెంబర్ 30వ తేదీలోపు

# ఎన్నికలు నిర్వహించాలి





- సర్పంచ్' ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు
- ఇక, రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలను సకాలంలో నిర్వహించడం లేదంటూ దాదాపు ఆరు పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే
- గతేడాది జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగిసినా.. ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం జాప్యం
- వివిధ పథకాల కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడంలేదు
- వెంటనే ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి
- లేకుంటే పాత సర్పంచులకే బాధ్యతలు అప్పగించాలి


**హైదరాబాద్:**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల(సర్పంచ్) నిర్వహణపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ మాధవి బెంచ్ తీర్పు ఇచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం, ఎన్నికల సంఘం అభ్యర్థనలను సైతం పరిగణలోకి తీసుకున్నట్టు ధర్మాసనం తెలిపింది. అందులో భాగంగానే మూడు నెలల్లో ఎన్నికలను నిర్వహించాలని ఆదేశాల్లో పేర్కొంది. ఇక, రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలను సకాలంలో నిర్వహించడం లేదంటూ దాదాపు ఆరు పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. దీనిపై గత కొన్నాళ్లుగా వాదనలు కొనసాగుతున్నాయి. గతేడాది జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగిసినా.. ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. సర్పంచులను తప్పించి పంచాయతీల బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించింది. ఇది రాజ్యాంగ, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాలకు విరుద్ధం. ప్రత్యేక అధికారులు ఇతర విధుల్లో ఉండటంతో ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదు. రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా నిధులు సమకూరుస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీతో పలువురు సర్పంచులు సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయించారు. ప్రస్తుతం ఆ నిధులు అందక ఇబ్బందులుపడుతున్నారు. వివిధ పథకాల కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడంలేదు. వెంటనే ఎన్నికల నిర్వహణకు - మిగతా3లో



## ఇక ఏడాదికి రెండుసార్లు పదో తరగతి పరీక్షలు

- సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఏడాది నుంచి రెండుసార్లు పది పరీక్షలు నిర్వహించేందుకు గ్రీన్ సిగ్నల్
- రెండో విడత పదో తరగతి పరీక్షలను ఆప్షనల్‌గా పెట్టింది



## ప్రజాస్వామ్యానికి చీకటియుగం 'ఎమర్జెన్సీ'.. కేంద్ర క్యాబినెట్

- శుభాంశు శుక్లాతో కూడిన మిషన్ విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశించడాన్ని స్వాగతిస్తూ ఆమోదం
- పుణె మెట్రో రైలు విస్తరణకు ఆమోదం



## ఖర్గే చురకలు.. శశిథరూర్ కౌంటర్!

- నాకు ఇంగ్లీష్ చదవడం అంత బాగా రాదు
- కానీ, శశిథరూర్ భాష చాలా బాగుంటుంది.
- భారత సైన్యానికి మద్దతుగా విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చాయి

## అదనపు కలెక్టర్లు వారంలో రెండు ప్రభుత్వ

# పాఠశాలలు సందర్శించాలి

- సీఎం రేవంత్ ఆదేశం
- విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలి
- పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలి
- ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించాలి



**హైదరాబాద్**

తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. కమాండ్ కంట్రోల్ కార్యాల్యంలో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని సీఎంకు అధికారులు వివరించారు. పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించాలని, గ్యాస్.. కట్టెల పొయ్యిల బాధ లేకుండా మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు సోలార్ కిచెన్ల ఏర్పాటుపై వెంటనే దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తీర్ణలవుతున్న విద్యార్థులకు, ఇంటర్‌లో చేరుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య తేడా ఎందుకు ఎక్కువగా ఉందని అధికారుల్ని ప్రశ్నించారు. - మిగతా3లో



## మెట్రోపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం నిర్ణయం తీసుకోలేదు

- శ్రీధర్‌బాబు ఆవేదన
- కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించిన భూముల అంశంపై చర్చలు
- హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2పై కేంద్రమంత్రివర్గం నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరం
- ప్రధాని, కేంద్రమంత్రిని కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారు

**ఢిల్లీ**

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2పై కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ముగ్గురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్రమంత్రులు కుమారస్వామి, పీయూష్ గోయల్, శ్రీపాద యశోనాయక్‌లను కలిసిన శ్రీధర్‌బాబు.. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించిన - మిగతా3లో

# చట్టపరంగా బనకచర్లను అడ్డుకుంటాం

- నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- చట్టపరంగా బనకచర్లను అడ్డుకుంటాం
- 30వ తేదీన ప్రజాభవన్‌లో బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాం
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు ఎన్డీఎస్ఏ కన్సల్టెంట్‌గా వ్యవహరిస్తోంది

**హైదరాబాద్**

జలసౌధలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. బనకచర్లతో సహా పలు కీలక అంశాలపై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. చట్టపరంగా బనకచర్లను అడ్డుకుంటామని అన్నారు. ఈ నెల(జూన్) 30వ తేదీన ప్రజాభవన్‌లో బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు ఎన్డీఎస్ఏ కన్సల్టెంట్‌గా వ్యవహరిస్తోందని చెప్పారు. సత్వరమే నాగార్జునసాగర్‌లో పూడిక తీతకు ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలకు గ్రీన్ సిగ్నల్ - మిగతా3లో



# ఖర్గే చురకలు.. శశిథరూర్ కౌంటర్!



కాంగ్రెస్ అధిష్టానంతో సీనియర్ నేత శశిథరూర్‌కు ఉన్న విభేదాలు ఇవాళ మరోసారి అధికారికంగా బయటపడ్డాయి. శశిథరూర్‌ను ఉద్దేశించి కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆసక్తికర వ్యాఖ్యలు చేయగా.. కాసేపటికే థరూర్ సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్ ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నాకు ఇంగ్లీష్ చదవడం అంత బాగా రాదు. కానీ, శశిథరూర్ భాష చాలా బాగుంటుంది. అందుకే ఆయన ఇంకా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ఉన్నారు. మేము మాకు వచ్చిన భాషలో "దేశమే ముందు(మా తొలి ప్రాధాన్యం) అంటాం". భారత సైన్యానికి మద్దతుగా విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చాయి. ఆపరేషన్ సిందూర్ కోసం ఐక్యంగా నిలబడ్డాం. కానీ కొంతమంది "మోదీనే ముందు.. ఆ తర్వాతే దేశం అంటారు. అలాంటప్పుడు మేమేం చేయాలి?" అని నవ్వుతూ అన్నారాయన. మోదీని ప్రశంసించినందుకు థరూర్‌పై చర్యలు ఉంటాయా? అని ఎదురైన ప్రశ్నకు.. ఆ వ్యాఖ్యలకు పార్టీ దూరంగా ఉంటుందని, చర్యలు తీసుకునే ఉద్దేశమేదీ లేదని అన్నారు. అదే సమయంలో పార్టీ ఐక్యతే అధిష్టానానికి ముఖ్యం అని ఖర్గే పేర్కొన్నారు. మరోవైపు.. ఖర్గే ఈ వ్యాఖ్యలు చేసిన కాసేపటికే తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ తన ట్విటర్‌లో ఓ పోస్ట్ ఉంచారు. "ఎగరడానికి ఎవరి అనుమతి అక్కర్లేదు. రెక్కలు నీవి.. ఆకాశం ఎవరి సొంతం కాదు" అంటూ ఓ పోస్ట్‌ను ఉంచారాయన. దీంతో ఇది ఖర్గేకు సెటైరే అంటూ ఆయన కామెంట్ సెక్షన్‌లో చర్చ నడుస్తోంది. 2020 %-+%-23 లేఖ దగ్గరి నుంచి శశిథరూర్‌కు, అధిష్టానం మధ్య గ్యాప్ మొదలైంది. థరూర్ సహా 23 మంది సీనియర్ నేతలు 'కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం, స్థిరమైన నాయకత్వం' కోరుతూ లేఖ రాయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది సోనియా గాంధీ కుటుంబానికి వ్యతిరేకంగా(మరీ ముఖ్యంగా అప్పటి రాహుల్ గాంధీ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ..) తిరుగుబాటు లాగా భావించారంతా. ఆపై 2022లో కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల సమయంలో ఇది మరోసారి బయటపడింది. శశిథరూర్ మల్లికార్జున ఖర్గేకు వ్యతిరేకంగా అధ్యక్ష పదవికి పోటీ చేశారు. ఖర్గే గెలిచినా, థరూర్‌కు 1,000కి పైగా ఓట్లు వచ్చాయి. అయితే పార్టీలో అంతర్గతంగా థరూర్‌కు మద్దతు ఉన్నట్లు ఈ ఎన్నిక సూచించింది. 2023-24.. శశిథరూర్ ఈ మధ్యకాలంలో తరచూ పార్టీ లైన్‌కు భిన్నంగా మాట్లాడారు. మరీ ముఖ్యంగా విదేశాంగ విధానాలపై ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో కలకలం రేపాయి. కొన్ని సందర్భాల్లో ఆయన ప్రధానమంత్రి మోదీని ప్రశంసించడం పార్టీ నేతల్లో అసంతృప్తికి దారి తీసింది. అదే సమయంలో థరూర్ అభిప్రాయాల ఆధారంగానే కాం?గ్రెస్‌పైకి బీజేపీ విమర్శలు ఎక్కుపెట్టింది. 2025.. ఆపరేషన్ సిందూర్ తర్వాత కాంగ్రెస్‌కే షాకిస్తూ ఆ పార్టీ ఎంపీ శశిథరూర్‌ను అఖిలపక్ష బృందంలో ఎంపిక చేసింది బీజేపీ. పలు దేశాల సమావేశాల్లో థరూర్ మోదీ నాయకత్వంపై ప్రశ్నలు గుప్పించారు. ఇది ఆయన కొందరు కాంగ్రెస్ నేతలతో సోషల్ మీడియా వేదికగా వాగ్వాదానికి కారణమైంది. విదేశాల నుంచి తిరిగి వచ్చాక పార్టీ అధిష్టానంతో విభేదాలున్నాయని అంగీకరిస్తూనే.. అవి నాలుగు గోడల మధ్య చర్చించుకునే విషయమని కేరళలో స్పష్టం చేశారు. ఆపై ది హిందూ కోసం ఆయన రాసిన ఓ కథనం.. ప్రధాని మోదీ శక్తి, చురుకుదనం భారతదేశానికి ప్రధాన ఆస్తి అంటూ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు మరింత ఆగ్రహం తెప్పించాయి. అయితే ఇవేవీ తాను బీజేపీలో చేరతాననే సంకేతాలు మాత్రం కాదని శశిథరూర్ తాజాగా స్పష్టత ఇచ్చారు.

## ఇక ఏడాదికి రెండుసార్లు పదో తరగతి పరీక్షలు




ఢిల్లీ: విద్యా వ్యవస్థలో కీలక మార్పులు చేసేందుకు కేంద్రం మరో కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ (ఎన్ఈపీ) భాగంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఏడాది నుంచి రెండుసార్లు పది పరీక్షలు నిర్వహించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ఏడాదిలో రెండుసార్లు పదో తరగతి పరీక్షల నిర్వహణకు బోర్డు ఆమోదం తెలిపింది. బోర్డు నిర్ణయంతో సీబీఎస్ఈ విధానంలో 10వ తరగతి చదివే విద్యార్థులు వచ్చే ఏడాది అంటే 2026 నుంచి బోర్డు పరీక్షలను ఏడాదిలో రెండుసార్లు రాయాల్సి ఉంటుంది. ఇందులో తొలి దఫా పరీక్షలు ఫిబ్రవరిలో రెండో విడత పరీక్షలు మేలో జరుగుతాయని సీబీఎస్ఈ కంట్రోలర్ సన్యాం భరద్వాజ్ తెలిపారు. దీనికి అనుగుణంగా తొలి విడత పదో తరగతి పరీక్షలను బోర్డు తప్పనిసరి చేసింది. రెండో విడత పదో తరగతి పరీక్షలను ఆప్షనల్‌గా పెట్టింది. రెండు విడతల్లో మంచి స్కోర్‌ను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపింది. రెండు దశలకు సంబంధించిన ఫలితాలు వరుసగా ఏప్రిల్, జూన్‌లో ప్రకటించనున్నట్లు అధికారులు వెల్లడించారు. సీబీఎస్ఈ (%జదీూజు%) తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, విద్యార్థులు సైన్స్, మ్యాథ్స్, సోషల్ సైన్స్, లాంగ్వేజ్ సబ్జెక్ట్సులలో ఏదైనా మూడు విభాగాలలో తక్కువ మార్కులు వచ్చినా, వారు మళ్లీ పరీక్ష రాసుకునే అవకాశం కల్పించారు. తద్వారా విద్యార్థులకు ఒత్తిడి తగ్గించి, వారి అసలు సామర్థ్యాన్ని మెరుగ్గా చూపించేందుకు సహాయ పడనున్నట్లు తెలిపారు.

## ప్రజాస్వామ్యానికి చీకటియుగం 'ఎమర్జెన్సీ'.. కేంద్ర క్యాబినెట్



**ఇంటర్నెట్ డెస్క్:** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఎమర్జెన్సీ బాధితులకు నివాళిగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించిన క్యాబినెట్.. అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించింది. శుభాంశు శుక్లాతో కూడిన మిషన్ విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశించడాన్ని స్వాగతిస్తూ చేసిన మరో తీర్మానానికి ఆమోదం తెలిపిన మంత్రివర్గం పుణె, ఆగ్రాలలో పలు ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇంటర్నేషనల్ పొటాటో సెంటర్‌లో భాగంగా రూ.111.5 కోట్లతో దక్షిణాసియా ప్రాంతీయ పరిశోధనా కేంద్రాన్ని ఆగ్రాలో ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పుణె మెట్రో రైలు విస్తరణకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,626 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఝార?ండ్‌లోని ఝరియా బొగ్గు గనుల నిర్వాసితుల పునరావాసానికి (ఝరియా మాస్టర్ ప్లాన్) రూ.5,940 కోట్లు కేటాయించింది. నిర్వాసిత కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పించడం కోసం నైపుణ్య శిక్షణ, స్థిరమైన జీవనోపాధి మార్గాలు చూపడం వంటివి ఇందులో ఉన్నాయి. శుభాంశు శుక్లాతో కూడిన వ్యోమగాముల బృందం విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశించడాన్ని స్వాగతిస్తూ చేసిన తీర్మానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 140కోట్ల భారతీయుల ఆశయాలను ఆయన మోసుకెళ్లారని, ఈ సందర్భంగా శుభాంశుతోపాటు ఇతర వ్యోమగాములకు అభినందనలు తెలిపింది. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు సంఘీభావంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించిన క్యాబినెట్.. వారి త్యాగాలను గౌరవించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపింది. ఈ ఏడాదితో సంవిధాన్ హత్యా దివాస్‌కు 50ఏళ్లు పూర్తైందని పేర్కొంది.

## యురేనియం శుద్ధి చేస్తే.. మళ్లీ ఇరాన్‌పై దాడి : ట్రంప్



**ఇంటర్నెట్‌డెస్క్:** ఇరాన్ యురేనియం శుద్ధి చేయడానికి దూరంగా ఉండాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. టెహ్రాన్ మరోసారి అణ్వాయుధ కార్యక్రమం జోలికి వెళితే మళ్లీ దాడులు చేస్తామని హెచ్చరించారు. ఇరాన్ మద్దతున్న సాయుధ ముఠాల ఆర్థిక మూలాలపై ఇజ్రాయెల్ దాడులు తీవ్రత పెంచిన సమయంలో అమెరికా అధ్యక్షుడి నుంచి ఈ హెచ్చరికలు రావడం గమనార్హం. ఇక ఇజ్రాయెల్ వాయుసేన దక్షిణ లెబనాన్‌లోని అల్ సాదిక్ కరెన్సీ ఎక్స్ఛేంజి అధిపతి అబ్దుల్లా బక్రిని హతమార్చింది. ఇరాన్ ఖుద్స్ ఫోర్స్ నుంచి వచ్చే డబ్బును ఈ సంస్థ హెజ్‌బొల్లాకు మళ్లిస్తుంది. మరోవైపు "యుద్ధం ఆగాలని ఇజ్రాయెల్ , ఇరాన్ సమానంగా కోరుకున్నాయి. ఇరాన్ అణ్వాయుధ కేంద్రాలు, అణు సామర్థ్యాలను ధ్వంసం చేయడం నాకు దక్కిన గొప్ప గౌరవం. ఆ తర్వాతే యుద్ధాన్ని ఆపా" అని ట్రంప్ సోషల్ మీడియాలో పేర్కొన్న సంగతి తెలిసిందే.

**పుతిన్‌కు అలా 'నో' చెప్పా..**

ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలో కాల్పుల విరమణకు సాయం చేస్తానని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆఫర్ చేసినట్లు అమెరికా అధినేత ట్రంప్ వెల్లడించారు. అయితే.. తాను ఆ ఆఫర్‌ను తిరస్కరించినట్లు చెప్పారు. ఆయన నెదర్లాండ్‌లో ప్రారంభం కానున్న నాటో సదస్సుకు వెళుతున్న సందర్భంగా 'ఎయిర్‌ఫోర్స్ వన్'లో జర్నలిస్టులకు ఈ విషయాన్ని వివరించారు. "రష్యాతో ఓ ఒప్పందం కుదుర్చుకోవాలనుకొంటున్నాను. ఇటీవల పుతిన్ నాకు ఫోన్ చేసి 'ఇరాన్ యుద్ధంలో సాయం చేయమంటారా..?' అని అడిగారు. ఇరాన్ విషయంలో నాకు సహాయం అవసరం లేదని చెప్పాను. మీ విషయంలోనే నాకు సాయం కావాలి" అని అన్నట్లు ట్రంప్ తెలిపారు. నాటో సదస్సులో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని కలిసే అవకాశాలున్నట్లు చెప్పారు. ప్రస్తుతం అతడు ఎన్నడూ లేనంత ఇబ్బందికర పరిస్థితిలో ఉన్నట్లు పేర్కొన్నారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య సంధి కుదిర్చి మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధానికి ముగింపు పలకనున్నట్లు వెల్లడించారు. గత వారం ఆ యుద్ధంలో ఆరు వేల మంది సైనికులు చనిపోయినట్లు ట్రంప్ పేర్కొన్నారు.

## స్పేస్‌లోకి శుభాంశు శుక్లా.. ప్రధాని మోదీ, రాష్ట్రపతి ముర్ము ఏమన్నారంటే



ఢిల్లీ: ఇస్రో-నాసా సంయుక్త యాక్సియం-4 మిషన్ కోసం అంతరిక్షంలోకి బయల్దేరిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లాకు రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ శుభాకంక్షలు తెలిపారు. శుభాంశు శుక్లా స్పేస్‌లోకి 1.4 బిలియన్ల మంది భారతీయుల శుభాకాంక్షల్ని, నమ్మకాల్ని, ఆకాక్షంల్ని మోసుకెళ్తున్నారని ప్రధాని మోదీ కొనియాడారు. శుభాంశు శుక్లాతో పాటు మిషన్ కమాండర్ అమెరికాకు చెందిన పెగ్గీ విట్సన్, పోలాండ్‌కు చెందిన మిషన్ స్పెషలిస్ట్ స్లావోష్ ఉజ్నాన్స్కీ,హంగేరీ మిషన్ స్పెషలిస్ట్ టిబోర్ కాపులకు మోదీ శుభాంక్షలు చెప్పారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణంపై స్పందించారు. గ్రూప్ కెప్టెన్‌గా శుభాంశు శుక్లా భారత అంతరిక్ష విభాగంలో సరికొత్త రికార్డులను సృష్టించారు. అంతరిక్షంలోకి ఈ భారతీయుడి ప్రయాణం పట్ల మొత్తం దేశం ఉత్సాహంగా గర్వంగా ఉంది. శుభాంశు తన ఆక్సియం మిషన్ 4లోని అమెరికా, పోలాండ్, హంగేరీ వ్యోమగాములుతో తమదంతా 'వసుధైవ కుటుంబం (ఒకే కుటుంబం)'గా నిరూపించారని ముర్ము అన్నారు. భారత సంతతికి చెందిన వ్యోమగామి శుభాంశు శుక్లా. ఆయన ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో గ్రూప్ కెప్టెన్‌గా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన అమెరికా ప్రైవేట్ అంతరిక్ష సంస్థ యాక్సియమ్ స్పేస్ నిర్వహిస్తున్న %ూఞ%-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంకి వెళుతున్నారు. ఈ మిషన్ ద్వారా రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్షంలో అడుగుపెట్టనున్న రెండో భారతీయుడిగా శుభాంశు శుక్లా చరిత్రలో నిలవనున్నారు.

## ప్రభుత్వం నియంతగా మారితే.. ప్రజలే దాన్ని పడగొడతారు: అమిత్ షా



దిల్లీ: కాంగ్రెస్ పార్టీపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ హయాంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పకటించిన అత్యవసర పరిస్థితి జాతీయ అవసరం కాదని.. కాంగ్రెస్ ప్రజాస్వామ్య వ్యతిరేక మనస్తత్వానికి అది ప్రతీక అని అమిత్ షా ఆరోపించారు. కేవలం తన పదవిని కాపాడుకోవడానికి మాత్రమే అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ 1975, జూన్ 25న అత్యవసర పరిస్థితిని విధించారన్నారు. ఆ సమయంలో దేశంలో పత్రికా స్వేచ్ఛను హరించివేశారని, న్యాయవ్యవస్థ చేతులు కట్టేశారని, సామాజిక కార్యకర్తలను జైళ్లలో బంధించారని షా పేర్కొన్నారు. దీంతో ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడ్డారని తెలిపారు. ప్రభుత్వం నియంతలా మారినప్పుడు, దానిని పడగొట్టే శక్తి ప్రజలకు ఉంటుందని ఈ రోజు అందరికీ గుర్తు చేస్తోందని షా అన్నారు. అత్యవసర పరిస్థితి సమయంలో దేశంలోని ప్రజలు ఎన్నో హింసలు, బాధలు ఎదుర్కొన్నారని అమిత్ షా అన్నారు. అప్పుడు వారు ఎదుర్కొన్న సమస్యలను నేటితరానికి తెలియజేయడానికి భాజపా ప్రభుత్వం జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా పాటిస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో ప్రతి భారతీయుడిలో వ్యక్తిగత స్వేచ్ఛ, ప్రజాస్వామ్య రక్షణ వంటి విషయాలపై అవగాహన కల్పించడమే తమ ఉద్దేశమని అన్నారు. తద్వారా కాంగ్రెస్ వంటి నియంతృత్వ శక్తులు మళ్లీ అటువంటి భయానక సంఘటనలను పునరావృతం చేయకుండా ఉంటాయని వ్యాఖ్యానించారు. సరిగ్గా 50 ఏళ్ల క్రితం 1975 జూన్ 25న ఇందిరాగాంధీ ప్రభుత్వ హయాంలో దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించారు. అంతర్గత కారణాల వల్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లినట్లు పేర్కొంటూ నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 352 కింద ఎమర్జెన్సీ ప్రకటించారు. ఈ కాలంలో దేశ పౌరులు, పత్రికల ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ తీవ్ర అణచివేతకు గురయ్యాయి. సుమారు 1.5 లక్షల మంది జైలు పాలయ్యారు. 1977, మార్చి 21 వరకు ఇది కొనసాగింది. దీంతో నాటి పరిస్థితులను వ్యతిరేకిస్తూ.. కేంద్ర ప్రభుత్వం బుధవారం దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించనుంది. కేంద్రమంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో దిల్లీలో నేడు 'ప్రజాస్వామ్య యాత్ర'ను ప్రారంభించనున్నారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కులు, ఎమర్జెన్సీ నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలపై అవగాహన పెంచేందుకు ఈ యాత్రను దేశవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ వెల్లడించింది.

## అమ్మాయిలు అంత క్రూరంగా మారిపోతున్నారే...

# 11 రాష్ట్రాల పోలీసులకు ముప్పతిప్పలు



**చెన్నై :** ఓ యువకుడిని చెన్నైకు చెందిన ఓ అమ్మాయి "వన్ సైడ్ లవ్" చేసింది. అయితే, ఆమె ప్రేమను అతడు ఒప్పుకోకపోవడంతో ఆ అమ్మాయి ప్రతీకారం తీర్చుకోవడానికి భారీ ప్లాన్ వేసింది. ఇందులో భాగంగా దేశంలోని 11 రాష్ట్రాలను కూడా భయపెట్టింది. చివరకు ఆమెను పోలీసులు అరెస్టు చేసి, వివరాలు తెలిపారు.రోబోటిక్స్ చదువుకుని డెలాయిట్ సంస్థలో సీనియర్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న రెని జోషిల్డా అనే యువతి డివిజ్ ప్రభాకర్ అనే యువకుడిని వన్ సైడ్ లవ్ చేసింది. 2025 ఫిబ్రవరిలో ప్రభాకర్ మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. దీంతో ప్రభాకర్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని అతడి పేరుతో అనేక ఫేక్ ఈ-మెయిల్ అకౌంట్లు క్రియేట్ చేసింది. ఆ ఈ-మెయిల్ ఐడీలతో వివిధ ప్రాంతాకు ఆమె బాంబు బెదిరింపులు మెసేజ్‌లు పంపింది.ప్రభాకర్ పేరుతో జోషిల్డా పంపిన ఈ బెదిరింపులు దేశంలోని 11 రాష్ట్రాల్లో అలజడి రేపాయి. పబ్లిక్ ప్రాంతాలను టార్గెట్ చేస్తూ పంపిన ఈ బెదిరింపులకు అనేక పోలీస్ విభాగాలు సంయుక్తంగా స్పందించాయి. బెదిరింపు ఈ-మెయిల్స్ ఎవరు పంపుతున్నారన్న విషయంపై పోలీసులు విచారణ చేపట్టారు. చివరకు అహ్మదాబాద్‌లోని సైబర్ క్రైం విభాగం జోషిల్డాను గుర్తించి అరెస్టు చేసింది.జోషిల్డా డార్క్ వెబ్ ద్వారా ఈ బెదిరింపు ఈ-మెయిల్స్‌ను పంపింది. దీంతో తనను ఎవరూ గుర్తుపట్టరని అనుకుంది. ఆ సమయంలో ఆమె చేసిన ఓ చిన్న తప్పిదంతో పోలీసులకు దొరికిపోయింది. చెన్నైలోని ఆమె లొకేషన్‌ను పోలీసులు ట్రేస్ చేసి పట్టుకున్నారు. పోలీసులు ఆమె వద్ద నుండి డిజిటల్ డేటా, పలు ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు.తనను ప్రేమించనందుకు ప్రభాకర్‌ను ఇరికించాలన్న ఉద్దేశంతోనే ఆమె ఈ చర్యలకు పాల్పడిందని పోలీసులు వెల్లడించారు. తమిళనాడు రాజధాని చెన్నైలో ఓ మల్టీనేషనల్ కంపెనీలో సీనియర్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న మహిళా ఇంజినీర్ రెనె జోషిడానే.. గుజరాత్ పోలీసులను ఉరుకులు పరుగులు పెట్టించి ముప్పుతిప్పలు పెట్టింది. వరుస బాంబు బెదిరింపులకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించి, ఆమెను అరెస్ట్ చేశారు. అయితే ఆమె పంపించిన ఈమెయిల్స్ నకిలీ ఇమెయిల్ ఐడీలు, వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్‌లు (ఎఖఔ), డార్క్ వెబ్ నుంచి వచ్చాయి. ఈ క్రమంలో బాంబు బెదిరింపులకు ఎందుకు పాల్పడ్డావని పోలీసులు ప్రశ్నించగా ఆమె చెప్పిన సమాధానం మరింత షాక్‌కు గురి చేసింది. తాను ప్రేమించిన విజయ్ ప్రభాకర్ అనే వ్యక్తి తనను మోసం చేసి మరో అమ్మాయిని పెళ్లిచేసుకున్నాడని, అతడిపై కక్ష సాధించేందుకే అతడి పేరుతో బాంబ్ బెదిరింపు ఈమెయిల్స్ పంపినట్లు జోషిడా తెలిపింది. బెదిరింపు మెయిల్స్ కేసులో అతడు ఇరుక్కుంటాడని భావించినట్లు చెప్పింది. తనను గుర్తించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ.. చిన్న పొరబాటువల్ల దొరికిపోయిందని పోలీసులు వెల్లడించారు. ఇంత పెద్ద మోసం వెనుక మరెవరైనా ఉన్నారా? లేదా ఆమె ఒంటరిగా చేసిన చర్యలేనా? అన్న కోణాల్లోనూ పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. 11 రాష్ట్రాల పోలీస్ విభాగాలు మిగతా సమాచారాన్ని సేకరిస్తున్నాయి.

# వరంగల్ కాంగ్రెస్‌లో ఆగని మంటలు

**వరంగల్ :** ఓరుగల్లు కాంగ్రెస్ లొల్లి నెక్స్ట్ లెవల్‌కు చేరింది. ఏ స్థాయికి అంటే పార్టీలో ఉంటే కొండా దంపతులన్నా ఉండాలి. లేకపోతే మేమైనా ఉండాలన్నట్లుగా పట్టుబడుతున్నారట ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. కొండా సురేఖ దంపతుల ఆధిపత్యాన్ని కంట్రోల్ చేయకపోతే తాము పార్టీలో ఉండలేమని తేల్చి చెప్పారట. పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ను కలిసిన నేతలు..కొండా దంపతులు కావాలో లేక తాము కావాలో తేల్చాలని కోరారట.ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, నాగరాజు, కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కుడా ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి గంపగుత్తగా..మీనాక్షికి ఫిర్యాదు చేశారట. కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో తలదూరుస్తూ, అడ్డగోలుగా మాట్లాడుతూ వివాదాలు సృష్టిస్తున్నారని కంప్లైంట్ ఇచ్చారట. కొండా దంపతులతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరంగా.. రాతపూర్వకంగా రాసిచ్చారటఆ తర్వాత వరంగల్ కాంగ్రెస్ పంచాయితీపై పీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లురవితో డిస్కస్ చేశారట మీనాక్షి. వరంగల్ నేతల మధ్య విభేదాలపై విచారణ జరిపి రిపోర్ట్ ఇవ్వాలని సూచించారట. వరంగల్‌కే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఏ అసెంబ్లీ నియోజకవర్గం లో నేతల మధ్య ఎక్కువగా విభేదాలున్నాయనే అంశంపైనా ఆమె వివరాలు అడిగినట్లు తెలుస్తోందివరంగల్‌కు చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీతో పాటు పలువురు నేతలు మీనాక్షి నటరాజన్‌కు, క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లురవికి తమపై ఫిర్యాదు చేసిన నేపథ్యంలో.. తగిన సమాధానం ఇచ్చేందుకు కొండా దంపతులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. తనపై ఎమ్మెల్యేలు దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెవిలో వేసినట్లు సమాచారం. అవసరమైతే మీనాక్షి నటరాజన్‌ను కూడా కలిసే యోచనలో ఉన్నారట కొండా దంపతులు.పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లురవికి కూడా లిఖిత పూర్వకంగా తమ వెర్షన్ తెలియజేసేందుకు రెడీ అవుతున్నారట. లేటెస్ట్ ఇష్యూకు సంబంధించి కొండా దంపతులు..పార్టీలోని సీనియర్ లీడర్లతో టచ్‌లో ఉన్నట్లు టాక్. కాంగ్రెస్‌లో చేరిన టీడీపీ నేతలు..తమ సాయంతో ఎమ్మెల్యేలుగా గెలిచి తమపై కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని పార్టీలోకి కీలక నేతలకు ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ ఇస్తున్నారట కొండా దంపతులు. సేమ్‌టైమ్ కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తప్పిస్తే..ఆ స్థానంలో జిల్లా నుంచి సీనియర్లలో ఎవరో ఒకరికి అవకాశం వస్తుందని కుట్ర చేస్తున్నారని కూడా కొండా దంపతులు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లబోతున్నారట.గతంలో టీడీపీలో పని చేసి..ఇప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలుగా కంటిన్యూ అవుతున్న వారంతా టీమ్‌గా ఏర్పడి తమపై కుట్ర చేస్తున్నారనేది కొండా దంపతుల వాదన. సీఎం కోటరీతో కలిసి కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి చేస్తున్న మంత్రాంగమంతా తమకు తెలుసని అంటున్నారట. ఈ విషయాలను ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు లాంటి నేతలకు ఎప్పటికప్పుడు చేరవేస్తున్నారట కొండా దంపతులు. ముందు నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీనియర్లతో సంప్రదింపులు జరుపుతూనే..పార్టీ అధిష్టానం పెద్దల దగ్గర తమ వాదనను బలంగా వినిపించేందుకు రెడీ అవుతున్నారట. కొండా వర్సెస్ ఎమ్మెల్యేల ఇష్యూలో ఎవరు పైచేయి సాధించబోతున్నారు? ఈ పంచాయితీని కాంగ్రెస్ పెద్దలు ఎలా తెంచబోతున్నారో చూడాలి.



# 6 నెలల్లో 122 అవినీతి అధికారులు

**హైదరాబాద్ :** తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు అక్రమార్కులపై దృష్టి సారించారు. ఏసీబీ అధికారులు ఎన్నడూ లేని విధంగా ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో అక్రమార్కులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తున్నారు. గత 6నెలల్లోనే 122కేసులు నమోదు చేసి, వందలా మందిని కటకటాలపాలు చేశారు ఏసీబీ అధికారులు. లంచగొండి అధికారులపై మరింత దూకుడుగా వ్యవహరిస్తూ వరుస కేసులు, విచారణలతో ముచ్చెమటలు పట్టిస్తున్నారు. తెలంగాణలో ఏసీబీ అధికారులు గత ఏడాది 2024లో మొత్తం 129 ట్రాప్ కేసులు నమోదు చేస్తే, ఈ ఏడాది 6 నెలలు పూర్తికాక ముందే ఈ సంఖ్య 122కు చేరుకోవడం ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. రాష్ట్రంలో సగటున ప్రతి 3 రోజులకు 2 కేసుల చొప్పున నమోదవుతున్నాయి. ఏసీబీ అధికారులు కేసులు నమోదు చేస్తున్న లంచావతారులు ఏమాత్రం జంకడం లేదు. గత కొన్ని రోజులుగా అక్రమార్కులు వరుసబెట్టి ఏసీబీకి పట్టుబడుతున్నారు. తెలంగాణ ఏసీబీ ఈ స్థాయిలో విరుచుకుపడటం ఈ మధ్యకాలంలో ఇదే మొదటిసారి.. అందుకే కేసుల సంఖ్య గణనీయంగా నమోదవుతోంది. ఏసీబీ అధికారుల సత్వర స్పందనతో బాధితుల్లో సైతం నమ్మకం కుదురుతోంది. దీంతో బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులు కూడా పెరుగుతున్నాయి.అయితే ఏసీబీ అధికారుల అధికారిక టోల్‌ఫ్రీ నంబర్ 1064తోపాటు 94404 46106 వాట్సప్ నంబరు, ఫేస్‌బుక్, ఎక్స్ లాంటి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ ద్వారా కూడా ఫిర్యాదు చేసే సౌలభ్యం ఉంది. ప్రజల్లో టెక్నాలజీ వినియోగం పెరగడం కూడా ఫిర్యాదులు ఎక్కువ సంఖ్యలో రావడానికి కారణంగా మారింది. సమాచారం రాగానే అధికారులు తొలుత అసలైనద కదా బాధితున్ని నిజంగానే లంచం డిమాండ్ చేశారా..! లేక ఇంకేమైనా కారణాలు ఉన్నాయా అని నిర్ధారించుకుంటారు. ఎందుకంటే తమకు పడని అధికారులపైనా బాధితుల ముసుగులో ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. మరోవైపు చాలా సందర్భాల్లో బాధితులే ఫోన్, వీడియో రికార్డింగులు వంటివి సమర్పిస్తున్నారు. కొంతమంది లంచావతారులైతే యూపీఐ ద్వారానే ఆమ్యామ్యాలు స్వీకరిస్తూ అడ్డంగా దొరికిపోతున్నారు. బాధితులు సమర్పించిన ఇలాంటి ఆధారాలను మరోమారు పునఃపరిశీలించిన తర్వాతే ఏసీబీ అధికారులు రంగంలోకి దిగుతున్నారు. గతంలో ఒక ఫిర్యాదును నిర్ధారించుకొని లంచం అడిగిన ఉద్యోగిని పట్టుకోవడానికి సగటున వారం నుంచి పది రోజులు పట్టేది. ఇప్పుడది మూడు నాలుగు రోజులకు తగ్గింది.ఏసీబీకి వచ్చే ఫిర్యాదుల సంఖ్య క్రమంగా




పెరుగుతుండటంతో అందుకు తగ్గట్టుగానే స్పందించేందుకు ఏసీబీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉండటంతో మరింత మంది సిబ్బందిని సమకూర్చుకునేందుకు ఏసీబీ అధికారులు ప్రయత్నిస్తున్నారు.

. ప్రతి పనికి ఓ రేటు

రాష్ట్రంలో ఏసీబీ దాడులు జరుగుతూ అధికారులు పట్టుబడుతున్నా.. అవినీతి అధికారుల్లో మాత్రం మార్పు రావడం లేదు. ప్రతి పనికి ఓ రేటు కట్టి మరి లంచం మా హక్కు అన్నట్లు మితిమీరి వ్యవహరిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో తహసీల్దార్ అయితే వెయ్యి తక్కువ అయ్యాయని రైతును పీడించుకు తిన్నాడు. తహసీల్దార్ రాజారావు వసూళ్ల దందా, అంతా ఇంతా కాదు. తహసీల్దార్ కార్యాలయం కేంద్రంగా లంచం డిమాండ్, తన ఛాంబర్ లో రైతు నుండి ఐదు వేలు లంచం తీసుకుంటున్న వీడియో వైరల్ అవుతోంది. పాస్ బక్ లో పేరు మార్పు కోసం లంచం డిమాండ్ చేసిన తహసీల్దార్ రాజారావు రైతు వద్దు ఐదు వేలు తీసుకుంటూ ఇంతేనా అంటు రైతుతో సంభాషణ, గుంటకు వెయ్యి చొప్పున ఇవ్వాల్సిందే అంటూ పట్టు బట్టాడు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో తన కార్యాలయమే కేంద్రంగా చేసుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడు తహసీల్దార్ రాజారావు. ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలకు అందాల్సిన సేవలకు లంచం డిమాండ్ చేస్తూ తమ అవినీతి దాహాన్ని తీర్చుకుంటున్నారు. కొందరు అధికారులు అందుకు ఈ దృశ్యాలే నిదర్శనం. అశ్వాపురం మండలంలోని మల్లెల మడుగు గ్రామానికి చెందిన రైతు పాస్ బుక్ లో పేరు మార్పు కోసం ఇటీవల దరఖాస్తు చేసుకున్నారు. అందుకుగాను గత కొన్ని రోజులుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. ఈ క్రమంలోనే పేరు మార్చాలంటే పైసలు ఇవ్వాల్సిందే అంటూ తాసిల్దార్ రాజారావు డిమాండ్ చేయడంతో రైతు 5000 రూపాయలు తాసిల్దార్ కు లంచం ఇచ్చాడు.అయినా తృప్తి పడని తహసిల్దార్ రాజారావ్ ఇదేంటి ఐదు వేలేనా గుంటకు వెయ్యి చొప్పున ఇవ్వాల్సిందే ఇంకో వెయ్యి కూడా పంపించు అంటూ ఆదేశించారు. దీంతో చేసేదేమీ లేక రైతు సరే పంపిస్తా అంటూ రైతు కార్యాలయం నుండి వెళ్లిపోయాడు. ప్రజలకు ఉచితంగా అందించాల్సిన సేవలకు మండల స్థాయి అధికారే లంచం డిమాండ్ చేయడంతో ఆ రైతు తన సెల్ఫోన్లో ఈ దృశ్యాలను చిత్రీకరించారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ గా మారింది. లక్షలకు లక్షలు జీతాలు తీసుకుంటున్న ప్రభుత్వ అధికారులు బల్ల కింద చేతులు పెట్టడం మాత్రం మానడం లేదు అనేందుకు అశ్వాపురం తహసిల్దార్ రాజారావు ఘటనే ఓ ఉదాహరణ. తహసీల్దార్ వసూళ్లు దందా పై కలెక్టర్ సీరియస్ అయ్యారు. వెంటనే బదిలీ చేశారు.

# జూబ్లీహిల్స్ బై పోల్ లో నందమూరి వారసురాలు

**హైదరాబాద్ :** తెలుగు రాజకీయాల్లో నందమూరి కుటుంబానికి ప్రత్యేక స్థానం. ఎన్టీఆర్ వారసులుగా నందమూరి హరికృష్ణతో పాటు బాలకృష్ణ రాజకీయం చేశారు. ప్రస్తుతం నందమూరి బాలకృష్ణ హిందూపురం ఎమ్మెల్యేగా ఉన్నారు. మరోవైపు టిడిపిలో క్రియాశీలకంగా అవుతామనుకున్న తరుణంలో నందమూరి తారకరత్న మృతి చెందారు. జూనియర్ ఎన్టీఆర్ తో పాటు కళ్యాణ్ రామ్ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కానీ వారి సోదరి సుహాసిని మాత్రం యాక్టివ్ గా ఉన్నారు. తెలంగాణలో జరిగే ఉప ఎన్నికల్లో ఆమె పోటీ చేస్తారని ప్రచారం నడుస్తోంది. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. ఇప్పటికే అన్ని పార్టీలు సన్నాహాలు ప్రారంభించాయి. బిఆర్ఎస్ ఎమ్మెల్యే కావడంతో ఆ పార్టీ సెంటిమెంట్ వస్త్రాలను బయటకు తీస్తోంది. మరోవైపు కంటోన్మెంట్ తరహాలోనే ఈ సీట్లో పాగా వేయాలని కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది.అనుకోని అవకాశంగా తెలుగుదేశం పార్టీభావిస్తోంది. వాస్తవానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి గెలిచిన మాగంటి గోపీనాథ్ తెలుగుదేశం పార్టీకి చెందినవారు. టిడిపి ఎమ్మెల్యేగా గెలిచి బీఆర్ఎస్ లోకి ఫిరాయించారు. అందుకే ఉప ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి పోటీ చేస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. టిడిపికి మిత్రపక్షాలుగా ఉన్న బిజెపి, జనసేనతో తెలుగుదేశం పార్టీ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అక్కడ అభ్యర్థిత్వంపై ఒక అంచనాకు వచ్చినట్లు ప్రచారం సాగుతోంది. ఈ స్థానానికి అక్టోబర్లో ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది. దీనికి సంబంధించి సెప్టెంబర్లో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు.అధికార కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో ముందుంది. ఎలాగైనా ఈ స్థానాన్ని నిలబెట్టుకోవాలని చూస్తోంది. నియోజకవర్గంలో పరిస్థితుల అధ్యయనం, నిర్ణయాల కోసం పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ తో కూడిన కమిటీని సీఎం రేవంత్ ఏర్పాటు చేశారు. 2009 పునర్విభజనతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఏర్పడింది. 2014 నుంచి వరుసగా గెలుస్తూ వచ్చారు మాగంటి గోపీనాథ్. 2014లో టిడిపి నుంచి, 2018, 2023 ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి గెలుపొందారు. ఖైరతాబాద్ నుంచి విడిపోయి జూబ్లీహిల్స్ నియోజకవర్గం గా అవతరించింది. 2009లో మాత్రం కాంగ్రెస్ పార్టీ నుంచి విష్ణువర్ధన్ రెడ్డి గెలిచారు.ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి అజారుద్దీన్, పిజిఆర్ కుమార్తె విజయా రెడ్డి, నవీన్ యాదవ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఇక్కడ ముస్లిం మైనారిటీ ఓటింగ్ కీలకం. కాంగ్రెస్ ఎంఐఎం మధ్య ఒప్పందం కుదిరితే మాత్రం ఇక్కడ సమీకరణలు మారడం ఖాయం. మరోవైపు గోపీనాథ్ కుటుంబం నుంచే బిఆర్ఎస్ అభ్యర్థి పోటీ చేసే అవకాశం ఉంది. సాధ్యం కాకుంటే మాత్రం మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డికి సీటు కేటాయించే పరిస్థితి కనిపిస్తోంది. అయితే తెలుగుదేశం పార్టీ మాత్రం మిగతా రెండు మిత్రపక్షాలతో కలిపి ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. అటు మాగంటి గోపీనాథ్ చంద్రబాబుకు కావలసిన మనిషి. అందుకే ఆయన మరణ సమయంలో లోకేష్ ప్రత్యేకంగా పరామర్శించారు వారి కుటుంబ సభ్యులను. తెలంగాణలో టిడిపి విస్తరణ దిశగా చంద్రబాబు ప్లాన్ చేస్తున్నారు. త్వరలో గ్రేటర్ ఎన్నికలు జరగనున్నాయి. అంతకుముందే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రూపంలో అవకాశం వచ్చింది.

## సెప్టెంబర్ 30వ తేదీలోపు ఎన్నికలు నిర్వహించాలి

-మొదటిపేజీ తరువాయి

చర్యలు తీసుకోవాలి. లేకుంటే పాత సర్పంచులకే బాధ్యతలు అప్పగించాలి.

**తెలంగాణ ప్రభుత్వం తరపున..**

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల ప్రక్రియ చేపట్టాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియ పూర్తికావడానికి మరో నెల రోజుల గడువు అవసరమని ప్రభుత్వం తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ కోరారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ.. ఎన్నికల నిర్వహణపై గతంలో ఒకసారి హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు ఎన్నికల సంఘం తరపున సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ.. రిజర్వేషన్లను ఖరారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. ఇది పూర్తికాగానే ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఆమోదం తెలిపాక.. ప్రక్రియ పూర్తి చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. దీనిపై న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ సకాలంలో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఎన్నికల సంఘం చొరవ తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసినందున... ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. న్యాయవాది సమాధానమిస్తూ..రిజర్వేషన్ల ఖరారుతో పాటు ఎన్నికలకు ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.

**ఈసీ, ప్రభుత్వ అభ్యర్థన..**

మొత్తంగా.. ఎన్నికల నిర్వహణకు నెల రోజుల గడువు ఇవ్వాలని ప్రభుత్వం కోరగా.. ఎన్నికల సంఘం 60 రోజులు గడువు కోరింది. వాదనలు విన్న ధర్మాసనం జూన్ 23వ తేదీన తీర్పును రిజర్వు చేసింది. ఇవాళ ఆ తీర్పును వెల్లడించింది. కాగా, 2024 ఫిబ్రవరి 1వ తేదీ నాటికి తెలంగాణ సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. దాంతో ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలని నిబంధనను గుర్తు చేస్తూ పలువురు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఎన్నికలైనా పెట్టండి.. లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించండి అని పిటిషనర్లు వాదనలు వినిపించారు. పిటిషనర్లలో కొంతమంది పౌరులతో పాటు ప్రజాప్రతినిధులు ఉన్నట్లు సమాచారం.

## చట్టపరంగా బనకచర్లను అడ్డుకుంటాం

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్ఎల్‌బీసీ పనులను పునరుద్ధరిస్తామని చెప్పారు. రాష్ట్ర నీటిపారుదల శాఖకు ఇద్దరు సైనికాధికారులని కేటాయించామని తెలిపారు. టన్నెల్ నిర్మాణంలో నిష్ణాతులైన వారి నియామకానికి కసరత్తు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన టన్నెల్ నిపుణులు కల్నల్ పరిక్షిత్ మెహారా జులైలో చేరారని తెలిపారు. నీటిపారుదల శాఖ సలహా దారుడిగా జనరల్ హార్పల్ సింగ్‌కు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. భారత సైన్యంలో ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా జనరల్ హార్పల్ సింగ్ పనిచేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## మెట్రోపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం నిర్ణయం తీసుకోలేదు

-మొదటిపేజీ తరువాయి

భూముల అంశంపై చర్చలు జరిపారు. సమస్యల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలని కోరారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2పై కేంద్రమంత్రివర్గం నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. దీనిపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రధాని, కేంద్రమంత్రిని కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. మెట్రోపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం నిర్ణయం తీసుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర క్యాబినెట్‌లో మెట్రోకు అనుమతి వస్తుందని భావించామన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

## అదనపు కలెక్టర్లు వారంలో రెండు ప్రభుత్వ పాఠశాలలు సందర్శించాలి

-మొదటిపేజీ తరువాయి

పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఇంటర్‌లో చేరేలా చూడాలన్నారు. ఇంటర్ తర్వాత జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందొచ్చని, తద్వారా వారి జీవితానికి ధోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కరసేవకుడి నుంచి కార్యసాధకుడి దాకా...

**కరీంనగర్ :** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో రాజకీయంగా అనేక విజయాలు సాధించినప్పటికీ, సొంతిల్లు లేని నాయకుడిగా గుర్తింపు పొందారు.బండి సంజయ్.. తెలంగాణలో రాజకీయాలపై అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికీ తెలిసిన నేత. కరుడుగట్టిన హిందుత్వ వాది. హిందూ టైగర్‌గా కరీంనగర్ పట్టణ ప్రజలు, యువత పిలుచుకునే మాస్ లీడర్. సామాన్య కరసేవకుడిగా ప్రయాణం ప్రారంభించి.. ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఎదిగి. కార్య సాధకుడిగా గుర్తింపు పొందాడు. 30 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో ఎట్టకేలకు సొంత ఇల్లు కొనుగోలు చేశాడు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో రాజకీయంగా అనేక విజయాలు సాధించినప్పటికీ, సొంతిల్లు లేని నాయకుడిగా గుర్తింపు పొందారు. ఇటీవల ఆయన చైతన్యపురి కాలనీలో రూ.98 లక్షలతో ఇంటిని కొనుగోలు చేసి, రాజకీయ జీవంతోపాటు వ్యక్తిగత జీవితంలో కూడా కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు.బండి సంజయ్ కరీంనగర్‌లో కార్పొరేటర్‌గా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. అక్కడి నుంచే రెండుసార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. కానీ రెండుసార్లు ఎంపీగా విజయం సాధించారు. ఇటీవల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా నియమితులై, ఆయన రాజకీయ ప్రభావం మరింత పెరిగింది. ఈ విజయాలన్నీ కరీంనగర్‌లోని అత్తగారి ఇంటి నుంచే సాధించడం విశేషం. ఈ నేపథ్యం ఆయన సామాన్యత, స్థానికులతో ఉన్న సన్నిహిత సంబంధాన్ని తెలియజేస్తుంది.ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో సొంతిల్లు లేకపోవడం బండి సంజయ్ వ్యక్తిగత జీవితంలో ఒక విశిష్ట అంశం. అయితే, చైతన్యపురిలోని తన కార్యాలయం సమీపంలో రూ.98 లక్షలతో ఇంటిని కొనుగోలు చేయడం ద్వారా ఆయన ఈ లోటును భర్తీ చేశారు. ఈ ఇంటి కొనుగోలుకు ఆయన సతీమణి అపర్ణ పేరిట రూ.85 లక్షల బ్యాంకు రుణం తీసుకోవడం, ఆర్థిక ప్రణాళికలో వారి జాగ్రత్తను సూచిస్తుంది. సోమవారం రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ పత్రాలు తీసుకోవడం ఈ ప్రక్రియను పూర్తి చేసిందిబండి సంజయ్ సతీమణి అపర్ణ బ్యాంకు అధికారిగా పనిచేస్తూ, కుటుంబ ఆర్థిక స్థిరత్వానికి దోహదపడుతున్నారు. రాజకీయ నాయకుడిగా ఉన్నప్పటికీ, అత్తగారి ఇంట్లో నివసించడం ద్వారా సంజయ్ సామాన్య జీవనశైలిని కొనసాగించారు. సొంతిల్లు కొనుగోలు చేసిన తర్వాత కూడా, బ్యాంకు రుణం ద్వారా ఆర్థిక బాధ్యతను స్వీకరించడం ఆయన ఆర్థిక సమతుల్యతను ప్రతిబింబిస్తుంది.సొంతిల్లు కొనుగోలు చేయడం బండి సంజయ్ జీవితంలో కేవలం ఆర్థిక నిర్ణయం మాత్రమే కాదు, ఇది ఆయన రాజకీయ, వ్యక్తిగత జీవితంలో స్థిరత్వానికి సంకేతం. కరీంనగర్‌లోని చైతన్యపురిలో కార్యాలయం సమీపంలో ఇంటిని ఎంచుకోవడం, ఆయన స్థానికులతో సన్నిహితంగా ఉండాలనే సంకల్పాన్ని చాటుతుంది. కేంద్ర మంత్రిగా ఆయన కావాలనుకుంటే ఢిల్లీలో కూడా ఇంటిని కొనుగోలు చేయగలరు. హైదరాబాద్‌లో అయినా కొనుగోలు చేయవచ్చు. కానీ తాను పుట్టిన గడ్డకు, తనకు రాజకీయ భిక్ష పెట్టిన కరీంనగర్‌కు ప్రాధాన్యం ఇచ్చారు. స్థానికతకు పెద్దపీట వేశారు. ఈ నిర్ణయం ఆయన కుటుంబ జీవితంలో కొత్త దశను సూచిస్తూ, సామాన్య ప్రజలతో ఆయన అనుబంధాన్ని మరింత బలపరుస్తుంది.బండి సంజయ్ రాజకీయ జీవితంలో అనేక విజయాలు సాధించినప్పటికీ, సొంతిల్లు లేని నాయకుడిగా ఉండటం ఆయన సామాన్యతకు నిదర్శనం. చైతన్యపురిలో ఇంటి కొనుగోలు ఆయన వ్యక్తిగత జీవితంలో స్థిరత్వాన్ని, ఆర్థిక బాధ్యతను ప్రతిబింబిస్తుంది. ఈ నిర్ణయం ఆయన రాజకీయ, వ్యక్తిగత జీవితాల మధ్య సమతుల్యతను సాధించే ప్రయత్నంగా భావించవచ్చు. అదే సమయంలో కరీంనగర్ ప్రజలతో ఆయన అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తుంది

# ప్లాస్టిక్ నిషేధంపై పట్టించుకోని అధికారులు

మావిస్ పరిశ్రమపై ప్రచురితమైన కథనంపై స్పందించని వైనం..

నోటీసులు ఇస్తా అన్న పంచాయతీ కార్యదర్శి అక్కల బాలు..

ఆధారాలు కనిపించకుండా ప్లాస్టిక్ సంచులను తగలబెట్టించిన వైనం..

అధికారులే అక్రమార్కులకు వత్తాసు పలికితే ఎలా అంటున్నా ప్రజలు..

సూర్యరేఖ ప్రతినిధికి నాయకులతో ఫోన్ చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శి అక్కల బాలు..

న్యూస్ రావోద్దంటే ఏం కావాలో చెప్పు అంటూ వేడుకలు..







**చేగుంట,జూన్25(సూర్యరేఖ)** ప్లాస్టిక్ ఓ అద్భుతమైన రసాయన సమ్మిళిత పదార్థం.దీనితో అనేక వస్తువులను తయారు చేయవచ్చు..ఇవి అత్యంత అందంగాను, రంగురంగులతో ఉండి



అత్యంత చౌకగా ఉండడంతో ప్లాస్టిక్ ప్రపంచ వ్యాప్తంగా ప్రచారంలోకి వచ్చింది.కానీ దీని వలన కలిగే హాని అంతా ఇంతా కాదు.ప్రాథమిక కారణం కాలువలు మూసుకుపోవడం,భూగర్భ జలాల కాలుష్యం మొదలైన వాటితో విచక్షణ రహితంగా ఉపయోగించే రసాయనాల వల్ల పర్యావరణ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ప్లాస్టిక్ భూగర్భంలో కలిస్తే కొన్ని వేల సంవత్స రాలైనా అవి భూమిలోనే ఉంటాయి. దీంతో ప్రాణి కోటికి తీవ్రమైన హాని కలుగుతుంది.ప్లాస్టిక్ రహిత సమాజంగా మారాలనే ఉద్దేశంతో ప్లాస్టిక్ నిషేధించాలని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోవ లసిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

**-మావిస్ పరిశ్రమను పట్టించుకోని అధికారులు..**



చేగుంట మండలంలోని రుక్మాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల మావిస్ చాక్లెట్ పరిశ్రమ ప్లాస్టిక్ సంచులను గ్రామపంచాయతీ పరిధిలో పనిచేసే కార్మికులు సదరు పంచాయతీ ట్రాక్టర్ లో పరిశ్రమకు వెళ్లి సదరు పరిశ్రమలోని వేస్టేజ్ ప్లాస్టిక్ సంచులను ఓ బావి సమీపంలో పారవేస్తుందని పంచాయతీ కార్యదర్శి అక్కెల బాలు బుధవారం "సూర్యరేఖ" దినపత్రికలో ప్రచురితమైన కథనం మండలంలోని ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లిన సదరు పరిశ్రమపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై గ్రామ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్లాస్టిక్ నిషేధించాల్సిన అధికారులు ప్లాస్టిక్ సంచులను బావులలో వేసి కలుషితం చేస్తున్న పట్టించుకోకపోవడంతో ముక్కున వేలేసుకుంటున్నారు.

**-గురువారం నోటీసులు ఇస్తా అన్న పంచాయతీ..**
**-కార్యదర్శి అక్కల బాలు**

పూర్తి ఆధారాలతో ప్రచురితమయ్యే వార్త కథనాలను పరిశీలించి నిజా నిజాలను విచారణ చేపట్టి అక్రమం అయితే సదరు ప్రచురితమైన కథనాన్ని ఆసరాగా చేసుకుని నోటీసులు అందజేయాల్సిన సంబంధిత పంచాయతీ కార్యదర్శిని ఫోన్లో వివరణ కోరగా బుధవారం సాయంత్రం వరకు స్పందించకపోవడం, సాయంత్రం "సూర్యరేఖ" ప్రతినిధికి ఫోన్ చేసి గురువారం నోటీసు అందజేస్తా అని చెప్పడం పట్ల పరిశ్రమతో ఎంత మేరకు కుమ్మక్కయ్యారని పరిశ్రమపై సమాచారం ఇచ్చిన ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.

# తీరప్రాంత పరిరక్షణలో నౌకాదళ అసమాన సేవలు

భారత నావికాదళం దేశం యొక్క సముద్ర సరిహద్దులను భద్ర పరచుటలో, ఓడరేవు సందర్శనల ద్వారా, భారతదేశం అంతర్జాతీయ సంబంధాలను విస్తరించుటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. భారతదేశ నావికా దళం భారత సైనిక దళాల యొక్క సముద్ర విభాగం. భారతదేశ రాష్ట్రపతి నౌకాదళానికి సర్వ సైన్యాధ్యక్షుడు. కేవలం దేశ రక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది. ఉమ్మడి వ్యాయామాలు, మానవతావాద మిషన్లు, విపత్తు ఉపశమనం మొదలైనవి వారి కర్తవ్యాలు. భారత దేశంలో క్రీ. పూ. 2300లో ప్రస్తుత గుజరాత్ లోని మంగ్రోల్ దగ్గర మొట్టమొదటి నౌకాతీరం నిర్మించ బడినది. క్రీ.పూ. 4వ శతాబ్దంలో మౌర్య సామ్రాజ్యంలో మొదటిసారి నౌకా విభాగాన్ని ఏర్పరిచారు. చంద్రగుప్త మౌర్యుడి ప్రధాన మంత్రి అయిన చాణక్యుడు తాను రచించిన అర్ధ శాస్త్రంలో నవాధ్యక్ష పేరుతో నదీ జలాల వినియోగం గురించి నిర్దేశించాడు. బ్రిటిషు ప్రభుత్వం భారత దేశాన్ని పాలిస్తున్నప్పుడు 1830లో రాయల్ ఇండియన్ నేవిని ఏర్పరిచారు. ఇది 1946 నాటికి 78 ఓడలు, 2000 మంది నిబ్బంది కలిగి ఉండేది. 26 జనవరి 1950 న భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చిన రోజున నౌకా దళానికి ఇండియన్ నేవిగా, వాహకాలకు ఇండియన్ నావల్ షిప్ గా పేరు పెట్టారు.1961లో జరిగిన ఆపరేషన్ విజయ్ లో ఇండియన్ నేవి మొట్ట మొదటి సారి యుద్ధంలో పాల్గొన్నది. 1965లో జరిగిన భారత్ - పాక్ యుద్ధంలో నేవి ఎక్కువ పాల్గొనక పోయిన తీర ప్రాంతాల పరిరక్షణలో కీలకపాత్ర వహించింది. 1971లో జరిగిన భారత్ - పాక్ యుద్ధంలో నేవి విశిష్టమైన పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో పాకిస్తాన్ దగ్గర ఉన్న అత్యంత ప్రమాదకరమైన పి ఎన్ ఎస్ ఘాజి జలాంతర్గామిని ధ్వసం చేసి సముద్రంలో ముంచి వేసిన ఘనత ఐ ఎన్ ఎస్- రాజ్ పుత్ కు దక్కుతుంది. ఐ ఎన్ ఎస్ నిర్ఘాట్, ఐ ఎన్ ఎస్ నిపత్ లు కరాచీ పోరను చుట్టిముట్టి మిగిలిన పాకిస్తాన్ పోర్టులతో రాకపోకలను, పాక్ సైన్యానికి సహాయాన్ని అడ్డుకొని భారత దేశానికి విజయాన్ని అందించడంలో ముఖ్యపాత్ర వహించాయి. 2004లో దక్షిణ భారత దేశాన సునామి సంభవించి నపుడు కొద్ది గంటల్లోనే నేవి 27 నౌకలు, 19 హెలీకాప్టర్లు, 06 యుద్ధ విమానా నౌకలు, 5000 మంది సిబ్బందితో ముందుగా సహాయ చర్యలు చేపట్టింది. నేవి చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున సహాయ చర్యలు చేపట్టడం ఇదే ప్రథమం. ఆధునిక భారతీయ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన స్థానాన్ని మెరుగు పరిచేందుకు వేగవంతమైన పునర్నిర్మాణంలో భాగంగా ఉంది. ఈ నివేదిక ప్రకారం 58,000 మంది సిబ్బంది, విమాన వాహక నౌక, పెద్ద రవాణా ఓడ, 15 యుద్ధ నౌకలు, 8 గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లు, 24 కొర్వెట్టెలు, 13 సంప్రదాయ జలాంతర్గాములు, 1 అణు దాడి జలాంతర్గామి, 30 పెట్రోల్ ఓడలు, వివిధ సహాయక నౌకలు మొదలైనవి భారత నావికా దళంలో భాగం. భారత నావికా దళంలో తూర్పు కమాండ్ - విశాఖపట్నం, పశ్చిమ కమాండ్ - ముంబాయి దక్షిణ కమాండ్ - కోచి, అండమాన్ నికోబార్ నావల్ - పోర్ట్ బ్లెయిర్ అనే 4 కమాండ్ లు ఉన్నాయి. 1985 నుండి అణు జలాంత ర్గాములను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవి కృషి చేస్తోంది. 1987లో భారత నౌకా దళంలో జలాంతర్గాముల విభాగాన్ని ఏర్పాటు చేశారు. జలాంత ర్గాముల నుండి టర్పీడో అను క్షిపణులను ప్రయోగిస్తారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మొట్ట మొదటి సబ్ మెరైన్ - ఐ ఎన్ ఎస్ షల్కి. 8 డిసెంబర్ 1967లో భారత నౌకా దళంలో ప్రవేశ పెట్టబడిన తొలి జలాంతర్గామి - ఐ ఎన్ ఎస్ కల్వరి. జలయుద్ధం చేయాల్సి వచ్చినప్పుడు, భారత నావికా దళానికి ఎంతగానో ఉ పకరిస్తుందని భావిస్తున్న ఎలక్ట్రానిక్ టోర్పెడో 'వారుణాస్త్ర' స్వదేశీ పరిజ్ఞానంతో భారత్ అభివృద్ధి చేసిన



జలాంతర్గామి విధ్వంసక టార్పెడో. భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థకు చెందిన నేవల్ సైన్స్ అండ్ టెక్నొలాజికల్ లేబొరేటరీ ఈ హెవీవెయిట్ టార్పెడోను అభివృద్ధి చేసింది. సముద్ర గర్భంలో... శత్రు దేశపు సబ్ మెరైన్ ధ్వంసం చేసే టార్పెడో ఇది. ఓడనుండి ప్రయోగించే రకపు వారుణాస్త్రను 2016 జూన్ 26న న భారత నౌకాదళంలో చేర్చుకున్నారు. యుద్ధ నౌక నుంచే ఈ హెవీ వెయిట్ టార్పెడోను సముద్రంలో దాగి ఉన్న శత్రు దేశపు జలాంతర్గామిపై ప్రయోగించవచ్చు. 95 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైంది. ప్రపంచంలో జీపీఎస్ ఆధారంగా దూసుకుపోయే ఏకైక టార్పెడోగా వారుణాస్త్ర వినుతికెక్కింది. ఐ ఎన్ ఎస్ కల్వరి - 14 డిసెంబర్ 2017న, ఖండేరి సెప్టెంబర్ 2019న, కరంజ్ మార్చి 2021న, వేలా నవంబర్ 2021న, వాగిర్- నవంబర్ 2020లో ప్రారంభించ బడింది. 2023 జనవరి 23న వగీర్ జల ప్రవేశం చేయడంతో, భారత నౌకాదళంలో చేరి, భారతదేశం జలాంతర్గామి నిర్మాణ దేశంగా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది. వగీర్ అంటే ఇసుక సొరచేప. ఐఎన్ఎస్ వగీర్లో ప్రపంచంలోని అత్యుత్తమ సెన్సార్లు ఉన్నాయి.

## సంపాదకీయం

# చల్లదనంతో కూడిన చైతన్యం

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూన్ 26న ప్రపంచ శీతలీకరణ దినోత్సవంగా నిర్వహించ బడుతోంది. శీతలీకరణ, వాయు సమ శీతలీకరణ, తాప ఉత్పాదక పరికరాల తయారీ, నిర్వహణ వంటి రంగాల్లో పనిచేస్తున్న నిపుణుల సేవలను గుర్తించేందుకు, శీతలీకరణ రంగం ఆధునిక జీవితంలో కలిగించే ప్రాధాన్యతను ప్రజలకు తెలియ జేయాలనే లక్ష్యంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ దినోత్సవాన్ని శీతలీకరణ శాస్త్రానికి పునాదులు వేసిన శాస్త్రవేత్త లార్డ్ కెల్విన్ జన్మదినాన (జూన్ 26, 1824) నిర్వహించడం ప్రత్యేకత. నేటి జీవన విధానంలో శీతలీకరణ వ్యవస్థలు ఒక అవసరంగా మారాయి. ఇది కేవలం నివాస గదులను శీతలంగా ఉంచడానికే కాదు, ఆహార పదార్థాల నిల్వ, ఔషధ భద్రత, పారిశ్రామిక అవసరాలు, ఆసుపత్రుల నందు రోగ నిర్ధారణ పరికరాల సంరక్షణ, లబోరేటరీలలో నిగ్రహిత ఉష్ణోగ్రతల అవసరం వంటి అనేక రంగాల్లో కీలకంగా మారింది. ఆహార భద్రత విషయంలో శీతలీకరణ వ్యవస్థలు ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. పండ్లు, కూరగాయలు, మాంసాహార పదార్థాలు, పాల ఉత్పత్తులు మొదలైనవి రైతు నుంచి వినియోగ దారుడికి చేరే వరకు తాజాగా ఉండేలా శీతలీకరణ పరికరాలు కాపాడు తున్నాయి. ఇలా ఉండకపోతే అవి త్వరగా పాడైపోతూ, ఆహార వ్యర్థం పెరిగేది. దీనివల్ల ప్రపంచ వ్యాప్తంగా ఆహార భద్రతకు హానికరం కలిగేది. ఔషధ రంగంలోనూ శీతలీకరణ అవసరం మరింత కీలకం. వ్యాధి నిరోధక టీకాలు, సంజీవన మందులు, రక్త నిల్వలు తదితర ఔషధ పదార్థాలను నిర్దిష్ట తాపన స్థితిలో ఉంచకపోతే అవి నిష్ప్రభంగా మారుతాయి. ఇది ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, రూరల్ ఆరోగ్య కేంద్రాల్లో శీతలీకరణ వ్యవస్థల అభివృద్ధి ఎంతో అవసరం. వాతావరణ మార్పుల నేపథ్యంలో వేడిమి తీవ్రమవుతున్న ఈ కాలంలో వాయు సమశీతలీకరణ పరికరాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయి. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్యంతో బాధపడేవారికి ఈ పరికరాలు హీట్ స్ట్రోక్, వాపు వంటి సమస్యల నుంచి రక్షణగా నిలుస్తున్నాయి. పరిశ్రమల విషయానికొస్తే, శీతలీకరణ వ్యవస్థలు ఆవశ్యకతగా మారినవే. రసాయన తయారీ కేంద్రాలు, విద్యుదుత్పత్తి గిడ్డంగులు, గణాంక సమాచార నిల్వ కేంద్రములు, వనరుల నిల్వ కేంద్రాలలో తాపన నియంత్రణ శక్తి లేకపోతే ఉత్పత్తి నాణ్యత తగ్గిపోతుంది. దాంతోపాటు ఉద్యోగుల ఆరోగ్యం, పనితీరు కూడా దెబ్బతింటుంది. ఈ సంవత్సరం ప్రపంచ శీతలీకరణ దినోత్సవం 'ప్రతి ఒక్కరికీ సుస్థిర శీతలీకరణ' అనే అంశంపై దృష్టిపెడుతోంది. అంటే సమాజంలోని అన్ని వర్గాలకూ శీతలీకరణ సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చేయాలన్న లక్ష్యం. ఇది నేడు అత్యంత అవసరమైన విషయముగా మారింది. ఎందుకంటే అధిక ఉష్ణోగ్రతల వల్ల కేవలం అసౌకర్యమే కాదు, అనేక అనారోగ్య సమస్యలు, మానవజాతికి ముప్పు వాటిల్లే ప్రమాదం కూడా ఉంది. ఇప్పటివరకు వినియోగించిన శీతలీకరణ పరికరాల్లో ఉపయోగించిన కొన్ని వాయువులు వాతావరణానికి హానికరంగా మారాయి. అవి ఓజోన్ పొరను భంగపరిచే విధంగా పనిచేయడం గ్రీన్ హౌస్ ప్రభావాన్ని తీవ్రతరం చేసింది. దీనిని అరికట్టేందుకు అంతర్జాతీయ ఒప్పందాలుగా మాంట్రియాల్ ఒప్పందం, కిగాలి సవరణ వంటి చర్యలు అమలులోకి వచ్చాయి. ఇప్పుడు పర్యావరణ హిత శీతలీకరణ పద్ధతులను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందనే విషయాన్ని ఈ దినోత్సవం గుర్తుచేస్తోంది. కొత్త ఆవిష్కరణల ద్వారా శీతలీకరణ రంగంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. సూర్యశక్తితో పనిచేసే శీతలీకరణ పరికరాలు, తక్కువ విద్యుత్తుతో ఎక్కువ తాపనను తొలగించే పద్ధతులు, నిర్మాణ శైలిలోనే చల్లదనాన్ని పొందే వాస్తు రూపకల్పన వంటి మార్గాలు పర్యావరణానికి మేలు చేసే దిశగా ఉన్నత సాధనాలు. శీతలీకరణ రంగంలో పనిచేసే శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు సమాజానికి ఎంతో మేలు చేస్తున్నారు. వారి సేవలను గుర్తించడంతో పాటు, యువతను ఈ రంగంలోకి ఆకర్షించి శిక్షణనిచ్చే బాధ్యత ఈ దినోత్సవం మోస్తోంది. ప్రపంచ శీతలీకరణ దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ సరైన మార్గదర్శకత్వం అవసరం. శీతలీకరణ పరికరాలు పర్యావరణ హితంగా ఉండేలా చూసుకోవాలి. అవసరమైనంత మాత్రాన మాత్రమే వినియోగించాలి. పరికరాల్లో గాలి లీకేజీలు లేకుండా చూసుకోవాలి. విద్యుత్తు వినియోగం తక్కువగా ఉండే పరికరాలను ఎంచుకోవాలి. పునః చక్రణ యోగ్య పదార్థాలతో తయారైన పరికరాలను ప్రోత్సహించాలి. ఈ దినోత్సవం ద్వారా శీతలీకరణ కేవలం సౌకర్యం మాత్రమే కాక, భద్రత, ఆరోగ్యం, ఆహార భద్రత, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అంశమని గుర్తించాలి. ఈ రంగానికి సముచిత గౌరవం, సరైన అవగాహన, మరింత సాంకేతిక పురోగతి, అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేయడమే ఈ దినోత్సవం యొక్క సారాంశం. చల్లదనంతో కూడిన సుస్థిర భవిష్యత్తు నిర్మాణానికి ఇది ఒక గొప్ప ప్రారంభం కావాలి. ఈ సందర్భంలో ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యా సంస్థలు, నిపుణులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. శీతలీకరణ రంగాన్ని పర్యావరణ అనుకూల దిశగా దారితీసేందుకు విధానాలను రూపొందించాలి. గ్రామీణ ప్రాంతాల్లోనూ శీతలీకరణ సౌకర్యాలను విస్తరించేందుకు ప్రత్యేక ప్రణాళికలు అవసరం. ఉదాహరణకు, పల్లెప్రాంతాల వైద్య కేంద్రాల్లో టీకా నిల్వ కేంద్రాలు సమర్థవంతంగా పనిచేసేలా శీతలీకరణ వ్యవస్థలు ఏర్పాటుచేయాలి. అలాగే, విద్యా రంగంలోనూ శీతలీకరణ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రాథమికంగా బోధించాల్సిన అవసరం ఉంది. ఇది ఒక విజ్ఞాన శాస్త్ర శీఘ్రంగా అభివృద్ధి చెందుతున్న శాఖ. యువత ఈ రంగంలో శిక్షణ పొందితే, ఉద్యోగావకాశాలు మాత్రమే కాదు, సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశాలూ మెండుగా ఉంటాయి. ఈ దినోత్సవం ద్వారా ప్రజల్లో శీతలీకరణ పరికరాల వినియోగం పై బాధ్యతా భావం పెరగాలి. శక్తి వినియోగాన్ని తగ్గించే పరికరాలను ఎంపిక చేయడం, పాత పరికరాలను పర్యావరణ హితంగా విసర్జించడం వంటి మార్గాలను అవలంబించాలి. వీటితో పాటు నిర్మాణ రంగంలో తక్కువ శక్తి వినియోగించే శైలి ప్రోత్సహించాలి. ఉదాహరణకు, గాలి వాతావరణం అనుగుణంగా తాపనలో తగ్గుదల కలిగించే నిర్మాణ శిల్పాలు, ప్రాకృతిక కాంతి, గాలి ప్రవాహానికి అనుకూలంగా గదుల విన్యాసం వంటి మార్గాలను ప్రోత్సహించాలి. శీతలీకరణ రంగం పట్ల సమాజం కృతజ్ఞతతో కూడిన దృష్టిని ఏర్పరచుకోవాలి. ఈ రంగం మన ఆరోగ్యానికి, జీవన నాణ్యతకు, భవిష్యత్తు తరాల పర్యావరణానికి పునాది వంటిదిగా మారుతోంది. ప్రపంచ శీతలీకరణ దినోత్సవం ఈ విషయాలన్నింటిని మన ముందుకు తీసుకువచ్చే ప్రేరణాత్మక సందర్భం. ఈ దినోత్సవాన్ని నేడు నాటివరకు పరిమితం చేయకుండా, దీని ద్వారా వచ్చే సందేశాలను జీవనశైలిలో భాగంగా మలచుకోవాలి. సాంకేతిక పరిజ్ఞానంతో, పర్యావరణ స్పృహతో, సామాజిక బాధ్యతతో కూడిన శీతలీకరణ వ్యవస్థలు మన చుట్టూ ఉండాలంటే మనం తీసుకోవాల్సిన చొరవలు ఎన్నో ఉన్నాయి. అవి ఒక్కొక్కటిగా నెరవేరితే, చల్లదనంతో కూడిన, ఆరోగ్యవంతమైన, సుస్థిరమైన భవిష్యత్తు మనదే అవుతుంది.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్





రామంతపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు స్టడీ మెటీరియల్ నగదు పురస్కారం అందజేత..

**ఉప్పల్,జూన్25 (సూర్యరేఖ)** మల్కాజిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతపూర్ డివిజన్ లో జిల్లా పరిషత్ హైస్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి,లు హాజరయ్యారు. రామంతపూర్ డివిజన్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి,లు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు ప్లేట్లను తమ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ట్రస్ట్ చేయూతను అందించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు తన వంతు సహాయంగా నోట్ పుస్తకాలు,స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. క్రీడా సామాగ్రి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం విద్యార్థులకు అందచేశారు. ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు,విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ,వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,గంధం నాగేశ్వరరావు, జహంగీర్ బోసాని పవన్,వంజరి సంతోష్,కిట్టు, ఆనంద్ యాదవ్,రాజు,వంశీ,ఉద్యమకారులు, మధుర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రగతినగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్ట్రామ్ వాటర్ డ్రైన్ లను పునరుద్ధరించాలి





కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావుకు వినతిపత్రం అందజేసిన కాలనీ ప్రతినిధులు

**ఉప్పల్,జూన్ 25(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ ప్రగతినగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,స్ట్రాం వాటర్ డ్రైన్ పైపుల పునరుద్ధరణ చేయాలని కోరుతూ ప్రగతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావుకు వినతిపత్రం అందజేశారు. అధ్యక్షులు కృష్ణమూర్తి,సభ్యులు బుచ్చిరెడ్డి,ప్రవీణ్, జగదీశ్వర్ రెడ్డి,శివ,లు కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,స్ట్రామ్ వాటర్ డ్రెన్ పైపులను పునరుద్ధరించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. పెరిగిన జనాభా కనుగుణంగా డ్రైనేజీ స్ట్రామ్ వాటర్ పైప్ లైన్లు చిన్నవిగా ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్పందిస్తూ సమస్యను అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని,వెంటనే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరున్నట్లు తెలిపారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పడిగేమ్ నాగేష్,నాను సతీష్,పరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం





ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం..

ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్

**ఉప్పల్,జూన్25(సూర్యరేఖ)** ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుం దని ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ అన్నారు. ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా ఐవిఫ్ 12వ వార్షికోత్సవం సందర్భంగా రామంతపూర్,హబ్సిగూడ ఆర్యవైశ్య అధ్యక్షులు బోనగిరి శ్రీనివాస్ గుప్తా,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పందయ్య సంబు ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరం,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ మాట్లాడుతూ. ఆర్యవైశ్యులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడా నికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని అన్నారు. ఆర్యవైశ్యులకు గుర్తించి ప్రత్యేక కార్పొరేష న్ చైర్మన్లు,ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తర్వాత మొదటిసారి బడ్జెట్‌లో రూ. 25 కోట్లు కేటాయించిదన్నారు. రానున్న రోజుల్లో కార్పొరేషన్ కు మరిన్ని నిధులను ప్రభుత్వం కేటాయిస్తుందని పేర్కొన్నారు. ఆర్యవైశ్యులకు ఏ సమస్య ఉన్న ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి తో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిచ్చా శ్రీకాంత్ రాజు బిక్షపతి గుప్తా,శ్రవణ్ గుప్తా,వెంకటేష్ గుప్తా,సచిన్, ఆర్యవైశ్యులు ప్రతినిధులు పాల్గొన్నారు.

## మోదీతోనే దేశంలో సుపరిపాలన..

మోదీతోనే మార్పు సాధ్యం:

బిజెపి గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు

దేవర వంశీ



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 25 (సూర్యరేఖ)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోనే దేశంలో సుపరిపాలన సాధ్యమని బిజెపి సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీలు అన్నారు. గుడిమల్కాపూర్ డివిజన్,బూత్ నం 231పరిధిలో భారతీయ జనతా పార్టీ నాయకులు సేవ,సుపరిపాలన,పేదల సంక్షేమాని కి పెద్దపేట వేస్తూ దేశాన్ని అభివృద్ధి చేస్తున్న దేశ ప్రధాని మోడీ 11 సంవత్సరాల పాలన పూర్తి అయిన సందర్భంగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ ఇంటింటికి కరపత్రాలు చేరవేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీలు పాల్గొని మాట్లాడుతూ...11ఏళ్లలో భారతదేశ దశ,దిశ వైభవాన్ని విశ్వవేదికపై నిలబెట్టిన ఘనత ప్రధాని మోదీదే అన్నారు. పేదప్రజల సంక్షేమమే లక్ష్యంగా 11ఏళ్ల ప్రయాణం విజయవంతంగా సాగిందన్నారు. వికసిత్ భారత్ ప్రధాన లక్ష్యంగా సేవ,సుపరిపాలన,పేదల సంక్షేమానికి పెద్దపేట వేస్తూ దేశాన్ని అభివృద్ధి చేస్తున్న ప్రధాని మోడీ11 సంవత్సరాల పాలన పూర్తి అయిన సందర్భంగా రైతు సంక్షేమం,నారి శక్తికి కొత్త ఉత్తేజం,మధ్యతరగతి జీవనం సులభతరం,అందరికీ అందుబాటులో ఆరోగ్యం మొదలగు విషయాల ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్,అనిల్,రాజేష్,దావత్ నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల విద్యకు ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చేయూత..

ట్రస్ట్ చైర్మన్,ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్ చెక్కు అందజేత



**ఉప్పల్,జూన్ 25 (సూర్యరేఖ)**ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర ఉప్పల్ లో నివసించే చిన్నారులు దక్ష,వర్ష లకు చారిటబుల్ ట్రస్ట్ తరఫున వారి చదువు అవసరం నిమిత్తం చెక్కు రూపేన సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫణీంద్ర మాట్లాడుతూ...ప్రభుత్వాలు ప్రజలకు ఉచిత విద్య,ఉచిత వైద్యం రెండు పథకాలు కనుక పెట్టినట్లయితే బాగుంటుందని పిల్లలకు అక్షరమే ఆయుధం అని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్ దోపిడీ మరి దారుణంగా మారిందన్నారు. పుస్తకాల విషయంలో స్కూల్ యూనిఫామ్ విషయంలో డైరీలు ఇలా అన్నిటి మీద వసూలు చేస్తున్నారని,ఎనిమిదో తరగతి పిల్లలకు ఐఐటి పేరుమీద పుస్తకాల ఫీజులు వసూలు చేస్తున్నారని,ఒక్కో స్కూలు ఒక్కోరకంగా పుస్తకాలు వితరణ చేస్తున్నారని ఆ పుస్తకాలు ప్రచురణ వాళ్లు సొంతంగా తయారు చేస్తున్నారని అవి ఎక్కడ దొరకవు,పేరెంట్స్ ని ఫీజుల రూపంలో పుస్తకాలు రూపైన దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకొని కనీసం ఫీజు నియంత్రణ పద్ధతి అవలంబించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శులు తీగ విఠల్ రావు ముదిరాజ్, నాగరాజు గౌడ్, కోశాధికారి దువ్వాళ రమేష్,బిజెపి నాయకులు అరకు రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేపట్టిన డిప్యూటీ తహసిల్దార్ రమ్యశ్రీ...



**నిజాంపేట,జూన్25(సూర్యరేఖ)**మండల కేంద్రానికి చెందిన సామల సురేష్,కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి డిప్యూటీ తహశీల్దార్ రమ్యశ్రీ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రభుత్వం అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తోందన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింలు,మాజీ సర్పంచ్ కొమ్మటసత్యనారాయణ, నసీరుద్దీన్,సామల మహేష్,రాజేందర్ గౌడ్,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సిడిఎస్ భవనంలోని జిమ్ ను అప్పగించాలని కోరిన జైహనుమాన్ యూత్ ప్రతినిధులు

**ప్రభుత్వ నిబంధనల ప్రకారమే జిమ్ ను అప్పగిస్తాం..**
**నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్**



**ఉప్పల్,జూన్ 25 (సూర్యరేఖ)** నాచారం డివిజన్ సిడిఎస్ భవనంలో ఇదివరకు ఏర్పాటు చేసిన జిమ్ ను తాము నడిపిస్తామని జై హనుమాన్ యూత్ సభ్యులు బుధవారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ను కలిశారు.గత 25 సంవత్సరాలుగా 2001వ సంవత్సరంలో జైహనుమాన్ యూత్ అసోసియేషన్ ఏర్పడడం జరిగిందని,వారి ఆధీనంలోనే సిడిఎస్ భవనం,గ్రౌండ్ ఉందని అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ కు తెలియజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మా కమిటీకి జిమ్ తాళాలు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. జిమ్ ను అసోసియేషన్ కమిటీలకు,యువజన సంఘాలకు ఇవ్వడం కుదరదని,జిమ్ నిర్వహించడానికి ముందుకు వచ్చే ముగ్గురు యువకులు కమిషనర్ పేరున అగ్రిమెంట్ చేయవలసి ఉంటుందని తెలియజేశారు.అలాగే జిమ్ లో ఉండే ప్రతి ఒక్క సామానుకు బాధ్యత వహించేది ఉంటుందని తెలియజేశారు.ఈ సందర్భంగా జైహనుమాన్ యూత్ సభ్యులు జిమ్ లో దొంగిలించబడిన డంబుల్స్ తిరిగి ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ కు విన్నవించడం జరిగింది. దొంగిలించబడిన డంబుల్స్ ఎన్ని ఉన్నాయో అన్ని కూడా కొత్తవి కొనిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ జిమ్మును ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అందరితో కలిసిమెలిసి ఉండి చక్కగా నడుపుకున్నట్లయితే మరొక లక్ష రూపాయలు వ్యయంతో ఒక ఫోర్ స్టేషన్ మల్టీ జిమ్ కూడా కొనిస్తానని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుధాకర్,ఈశ్వర్,సంజీవ్ కుమార్ లడ్డు శివ రాజు సుధాకర్ తస్లీమ్ శ్రీనివాస్,సంతు, హరిబాబు,జై హింద్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**నిజాంపేట ఎస్ఐ రాజేష్**



**నిజాంపేట,జూన్25(సూర్యరేఖ)** డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని నిజాంపేట ఎస్ఐ రాజేష్ అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో బుధవారం డ్రగ్స్ గంజాయి మత్తుపదార్థాలపై విద్యార్థులచే వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేటి యువత విద్యార్థులు మత్తులో తేలియాడుతూ వారి నిండు జీవితాలు కుటుంబాలను సర్వనాశనం చేసుకుంటున్నారని తెలిపారు. మత్తు పదార్థాలకు అందరూ దూరంగా ఉండాలన్నారు.అలాగే సైబర్ నేరాలపై,ఈవ్ టీజింగ్,షీటీం,నూతన చట్టాలపై అవగాహన విద్యార్థులకు కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జైపాల్ రెడ్డి,పాఠశాల ఇంచార్జ్ప్రధానోపాధ్యాయులు మహేందర్, ఉపాధ్యాయులు రమేష్,శ్రీనివాస్ చారి, వెంకటస్వామి ప్రవీణ్ దేవయ్య వందన ప్రణయ్ రోజా తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి

**కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్**



**ఉప్పల్,జూన్25(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్,ను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిందిగా కోరుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి వినతిపత్రం అందజేశారు.చిల్కానగర్ డివిజన్లోని యాదగిరి రేషన్ షాప్ వీధిలో స్ట్రాం వాటర్ డ్రైన్స్,సిసి రోడ్ల కొరకు,సాయిరాంనగర్ కాలనీలో శ్రీనగర్ కాలనీ, ధర్మపురి కాలనీ,రాఘవేందర్ నగర్ కాలనీలో స్ట్రాం వాటర్ డ్రైన్,సిసి రోడ్ల కొరకు,బీరప్పగడ్డ లక్ష్మీ నరసింహ ఆలయం ఎదురుగా,లైబ్రరీ ఎదురుగా, రామాలయం వీధిలో పలు స్ట్రాం వాటర్ డ్రైన్,లకు, సిసి రోడ్లకు వెంటనే నిధులు కేటాయించాలని కోరడం జరిగింది.అదేవిధంగా విషాతాత్ ఎన్క్లేవ్,అజ్మత్ నగర్ నుండి మల్లికార్జుననగర్ వైపు దారిలో ఉన్న ఇరిగేషన్ నాలాపై కల్వర్టుకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది.జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ సానుకూలంగా స్పందిస్తూ పైన వివరించిన అభివృద్ధి పనులకు వీలైనంత త్వరలో నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఉప్పల్ శ్రీ శివశంకర మహామాయి దేవాలయంలో మహా మాయిదేవి విశేషపూజలు,అన్న ప్రసాద వితరణ





**ఉప్పల్,జూన్25(సూర్యరేఖ)** ఉప్పల్ లోని శ్రీశివ శంకర మహామాయి దేవాలయం లో జేష్ఠ మాస అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు,అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంతచారి,రాష్ట్ర విశ్వకర్మ,విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవన చైర్మన్ లాలుకోట వెంకట చారి,కుందరం గణేష్ చారి,రాష్ట్ర బి.సి.కులాల చైర్మన్,గోంగూలూరి శ్రీనివాస్ శర్మ,చింతోజు శ్రీనివాస్ చారి,ఉప్పోజి రాజగోపాల్ చారి విజయ్ చోల్లేటి బ్రహ్మ చారి,శ్రీనివాస్,శ్రీధర్,పాలేర్ల గోపి శ్రీనివాస్,రాజ మల్లేష్ చారి,బజార్ జగనాథ్ గౌడ్ శామీర్ పేట హనుమంత్ రెడ్డి,ప్రవేశ్ సింగ్ మీనాంపల్లి బాలకృష్ణ, చిన్నం రాజు,ఏసురి యాదగిరి,బొమ్మగోని దాస్ గౌడ్, బుత్కూరి సాయిగౌడ్,మందుముల అంజిరెడ్డి, దాసోజు ప్రవీణ్,కృష్ణరెడ్డి,మార్నేని ఫణిందర్, మామిల్ల బాలరాజ్,గుండాల అనిల్ రెడ్డి,ముదిగొండ జగన్ నర్సింహా చారి,తీగ విట్టల్ రావు,నర్సింగ్ రావు నాని నాగరాజు,దువ్వాలా రమేష్,తురాయి దాస్ మహేష్ జగన్,రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపునేటి రమేష్ వెంకటయ్య కుమార్ భాస్కర్ చారి గౌడ్ రాజు సందీప్ మహేష్ కుమార్ భవాని శంకర్, సంతోష్ బంటి శ్రీను భూత్కూరి సాయిగౌడ్ శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్ యదిగౌడ్ వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

### ఘనంగా బీజేపీ నేత రాజేంద్రప్రసాద్ జన్మదిన వేడుకలు..



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్25(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ కార్యకర్త రాజేంద్రప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ పాల్గొని శాలువాతో సత్కరించి,మిఠాయిలు తిని పించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీజేపీ సీనియర్ నేతలు అన్ను యాదవ్,సందేశ్ యాదవ్ ప్రవీణ్ కుమార్ యాదవ్,సుధాకర్,వెంకటేష్,క్యాప్టెన్,తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 27న సివిల్ సప్లై కార్యాలయం ముందు ధర్నా..

**ఉప్పల్ సిపిఎం కమిటీ**



**ఉప్పల్,జూన్ 25 (సూర్యరేఖ)** ఉప్పల్ బీరప్ప గడ్డలోని ఉప్పల్ సిపిఎం పార్టీ సర్కిల్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది.ఈ సమావేశంలో రేషన్ కార్డులు నిజమైన లబ్ధిదారులకు అందటం లేదని,పైరవీ కారులకు దళారుల అవినీతిని అరికట్టాలని సివిల్ సప్లై అధికారులను డిమాండ్ చేశారు.రేషన్ షాపులలో రేషన్ సరుకులను సక్రమంగా అందజేయాలని తదితర సమస్యలపై ఈనెల 27 ఉదయం 10 గంటలకు ఉప్పల్ సివిల్ సప్లై కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని సర్కిల్ కమిటీ కోరింది.ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు జే. చంద్రశేఖర్,ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జే.వెంకన్న, సర్కిల్ కమిటీ సభ్యులు ఎస్,నాగరాజు ఎం.డి.గౌస్, పద్మపెద్ద స్వామి,ఉపేందర్,జె.శేషు భీష్మచారి, పాల్గొన్నారు.

### జర్నలిస్టు సురేష్ కుటుంబానికి రాగిడి లక్ష్మారెడ్డి లక్ష రూపాయల ఆర్థిక సాయం..



**ఉప్పల్,జూన్25(సూర్యరేఖ)** ఇటీవల మృతి చెందిన దివంగత జర్నలిస్టు సురేష్ కుటుంబానికి మల్కాజ్ గిరి పార్లమెంటు బీఆర్ఎస్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి బుధవారం కళ్యాణపురిలోని సురేష్ నివాసానికి వెళ్లి సురేష్ కుటుంబానికి రూ.1 లక్ష చెక్కును ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్,బీఆర్ఎస్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

### శ్రీజగదాంబిక గోల్కొండ ఎల్లమ్మ బోనాల మహొత్సవానికి ఎమ్మెల్సీ కవితకు ఆహ్వానం..



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్25(సూర్యరేఖ)** శ్రీజగదాంబిక గోల్కొండ ఎల్లమ్మ బోనాల మహొత్సవానికి ఎమ్మెల్సీ కవితను హాజరుకావాల్సిందిగా సబ్జిమండి గోల్కొండ పూజా కమిటీ సభ్యులు కోరారు.ఈ సందర్భంగా బంజారాహిల్స్‌లోని కవిత నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలసి ఆమెకు ఆహ్వానపత్రిక అందజేశారు.ఈ సందర్భంగా ఆమె స్పందిస్తూ ఈ బోనాల మహొత్సవానికి తప్పకుండా హాజరవుతానని తెలిపారు. పండుగను సాంప్రదాయబద్ధంగా ఐక్యమత్యంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో పూజా కమిటీ అధ్యక్షులు కట్ట శ్రీనివాస్,సలహాదారులు మంగిలిపల్లి బాలనర్సింహా,ఉపాధ్యక్షులు తత్తరి హేమంత్,తాండ్ర చంద్రకాంత్,చింత జగ్జీవన్ గుడిమని మధుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇండ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన చేయాలి..

### ఇందిరమ్మ ఇండ్ల పనులు అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**నిజాంపేట,జూన్25(సూర్యరేఖ)** మెదక్ జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి 9వేల మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన వారికి మొదటి బేస్మెంట్ పేమెంటు లక్ష రూపాయలు వారి అకౌంట్లో జమ చేయబడుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సుమారుగా 2005 మంది లబ్ధిదారులు పునాదులు తీసుకోవడం జరిగిందని మిగతా వారు కూడా ఇండ్ల పనులను ప్రారంభించేలా చూడాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించాలనే సంకల్పంతో ముందుకు వెళ్తుందని మార్చి నెలలో మొదటి విడత ఇండ్లను పూర్తి చేయాలన్నారు.ఈ వర్షా కాలం పెంకుటిల్లలో నివసించే వారిని ఎంపిక చేసి రెండవ విడతలో ఇండ్లు మంజూరయ్యేలా చర్యలు చేపడతామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులు త్వరతగతిన ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని పొందాలన్నారు. అనంతరం గ్రామ రైతు వెంకయ్య నందిగామకు కొండపోచమ్మ సాగర్ ద్వారా నీళ్లు రావడం లేదని కలెక్టర్,కు విన్నవించుకోగా ఇరిగేషన్ అధికారితో మాట్లాడి త్వరలోనే కాల్వ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి,తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీఓ ప్రవీణ్, ఆర్ఐ ప్రీతి కార్యదర్శులు యాదవ లక్ష్మీ ఆరిఫ్ హుస్సేన్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,గ్రామ అధ్యక్షుడు అంజిరెడ్డి లింగస్వామి,చందు,కారోబర్ నాగరాజు, బాబుమియా బాబ్జాన్,వెంకయ్య,తదితరులు ఉన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం





**బెల్లంపల్లి,జూన్25(సూర్యరేఖ)** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు,సమాన పనికి సమాన వేతనం,ఉద్యోగ భద్రత,కేంద్రంలోని నరేంద్రమోడీ అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూలై 9న జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో అన్ని విభాగాలు ప్రభుత్వ ప్రైవేటు రంగాల కార్మికులు,ముఖ్యంగా సింగరేణి గని కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది.

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, దేశంలో పేరుగాంచిన ప్రభుత్వ రంగ సంస్థలను నవరత్నా మినీ రత్న బిరుదులతో ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించిన పరిశ్రమలను కార్పొరేట్ రంగానికి అమ్మివేసిందని ఆరోపించారు.

ప్రైవేటీకరణకు ఆటంకంగా ఉన్న కార్మికుల పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కార్పొరేట్ల కనుకూలంగా మార్చి నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించి,స్వదేశీ విదేశీ బడా కార్పొరేట్ కంపెనీల జేబులు నింపడానికి దేశంలో కార్మికులకు ఉద్యోగ భద్రత ఉపాధి అవకాశాలు లేకుండా చేసే పరిస్థితికి దిగజార్చిందని మండిపడ్డారు. కార్పొరేట్లకు లాభాలు తీసుకొచ్చి పెట్టే పరిశ్రమలుగా మార్చివేసిందని,దేశభక్తి ముసుగులో దేశ సంపదను లూటీ చేసే దళారి బూర్జువా వర్గాలకు సేవ చేస్తున్నది.ఇటువంటి పరిస్థితులలో తాము పోరాడి సాధించుకున్న చట్టాలతో పాటు తమ దేశ పారిశ్రామిక రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన దేశ కార్మిక వర్గంపై ఉన్నదన్నారు. ఇప్పటికే అనేక దేశవ్యాప్త సమ్మెలు జరిగినప్పటికీ చెవిటి వాడి ముందు శంఖముదినట్టుగా,దేశ సర్వతో ముఖాభివృద్ధి స్వసంత్రతను కాపాడుకోవడం జరిగిందన్నారు. కార్మిక వ్యతిరేక ఈ నల్ల చట్టాలను వెనక్కి కొట్టడానికి కార్మిక వర్గం ముందున్న పదునైన ఆయుధం సమ్మె ఒక్కటే,సమ్మె కార్మికుల జన్మ హక్కుఈ హక్కు ద్వారా కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్,లను తరిమికొడదామని అన్నారు.జూలై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దామని,అన్ని సెక్షన్ల కార్మిక వర్గానికి ముఖ్యంగా సింగరేణి గని కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమంలో ఎండి వోజిఆర్,హెచ్ఎంఎస్ టి.మనిరామ్ సింగ్,టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.చాంద్ పాషా ఐఎఫ్.టి.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ. మహేందర్, ఎస్.జి.కే.ఎస్ రాష్ట్ర కన్వీనర్ ఎం.పోచమ్మలు జి.వెంకటస్వామి, మల్లేష్ దుర్గయ్య,ఏఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఎన్.రాజన్న,టీఎస్ యుఎస్ గౌరవ అధ్యక్షులు జి.శంకర్,టియుసిఐ కన్వీనర్, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీడి.వి.శ్రీనివాసరావు..



**నిజాంపేట,జూన్25(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను బుధవారం మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస్ రావు సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పోలీస్ స్టేషన్ వచ్చిన ఫిర్యాదారుల యొక్క సమస్యలను అడిగి,ప్రజలతో ఫ్రెండ్లీగా ఉండాలని గస్తీ రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహించి ఎలాంటి దొంగతనాలు,అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట సీఐ వెంకటరాజా గౌడ్,స్థానిక ఎస్ఐ రాజేష్,ఏఎస్ఐ జైపాల్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ కాంతారావు,ప్రసాద్,సునీత,రైటర్ రాజు,సిబ్బందిఆమని దయానంద్,హరీష్ ఉన్నారు.

## క్రికెట్ క్రీడా పోటీల్లో జియాగూడ కార్పొరేటర్ బొహిని దర్శన్ కార్పొరేటర్ల టీమ్ విజయం.



**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 25 (సూర్యరేఖ)**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న వివిధ రకాల క్రికెట్ క్రీడా పోటీలో జియాగూడ కార్పొరేటర్ బొహిని దర్శన్,కార్పొరేటర్ల టీమ్ వర్సెస్ అంబర్ పెట్ కార్పొరేటర్ విజయ్ కార్పొరేటర్ల టీమ్ ఇరుజట్లు నాగోల్ డి.ఆర్.ఎఫ్ క్రికెట్ క్రీడా మైదానంలో జీ.హెఛ్.ఎం.సీ క్రికెట్ క్రీడా ఇంచార్జ్ రఘుపతి సారథ్యంలో జరిగిన పోటీలో పోటీ పడి ఆడారు.హెూరా హెూరీగా జరిగిన క్రికెట్ ఆట పోటీలో ఎట్టకేలకు జియాగూడ కార్పొరేటర్ బొహిని దర్శన్ కార్పొరేటర్ల టీమ్ విజయం సాధించింది.జియాగూడ కార్పొరేటర్ బొహిని దర్శన్ కార్పొరేటర్ల టీమ్ లో కార్పొరేటర్లు కొప్పుల నరసింహ్మారెడ్డి, బద్ధం ప్రేమ్,పవన్ కుమార్,లేచి రెడ్డి,నవజీవన్ రెడ్డి,మహేందర్ తదితర కార్పొరేటర్లు ఆటలో పాల్గొన్నారు.తదుపరి మ్యాచ్ జియాగూడ కార్పొరేటర్ బొహిని దర్శన్ కార్పొరేటర్ల టీమ్ వర్సెస్ ఎలక్ట్రానిక్ మీడియా టీమ్ కు జరుగనుందని బొహిని దర్శన్ తెలిపారు..

## వన్డే ..వార్ డే..

**దోమలపై ముప్పేట దాడి..**

**అత్తాపూర్ మూసి తీర ప్రాంతాల్లో అధికారుల బృందం పర్యటించింది..**





**రాజేంద్రనగర్,జూన్25(సూర్యరేఖ)** తగ్గినట్టే తగ్గి మళ్లీ విజృంభిస్తున్న దోమలపై జిహెచ్ఎంసి ఎంటమాలజీ అధికారులు సరికొత్త యుద్ధం ప్రకటించారు.ప్రతివారం ప్రతి డివిజన్లోని అన్ని ప్రాంతాలను కవర్ చేస్తూ స్పెషల్ ఆపరేషన్ చేపట్టాలని నిర్ణయించారు.ఈ మేరకు ఎంటమాలజీ సీనియర్ అధికారి నామాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఒక బృందం బుధవారం మూసి తీర ప్రాంతాల్లో పర్యటించింది.మధ్యలో దోమల బెడద కొంచెం తగ్గినా వర్షాలు పడి ఆగిపోవడం వల్ల దోమ లార్వా అభివృద్ధి చెంది సమస్య తీవ్రమైందని ఎంటమాలజి అధికారి శ్రీనివాస్ తెలిపారు.జోనల్ కమిషనర్ వెంకన్న నాయక్ ఆదేశాల ప్రకారం ఇకపై వారానికి ఒక రోజు ప్రతి డివిజన్లో ఒక ప్రాంతాన్ని ఎంచుకొని యుద్ధ ప్రాతిపదికన దోమల నివారణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. ప్రతి సోమవారం మంగళవారం రాజేంద్రనగర్ డివిజన్లో,బుధవారం మైలార్ దేవులపల్లి,గురువారం శాస్త్రిపురం, శుక్రవారం అత్తాపూర్ శనివారం సులేమాన్ నగర్ లో దోమల నివారణ కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు నామల శ్రీనివాస్ వెల్లడించారు. వివిధ పౌర సంఘాల ప్రతినిధులతో కలిసి నామాల శ్రీనివాస్,అసిస్టెంట్ ఎంటమాలజీ అధికారి ఉదయ్ తదితరులు బుధవారం మూసితీర ప్రాంతాల్లో పర్యటించారు. అత్తాపూర్ డివిజన్ ప్రాంతంలో మూసిలో గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమం దాదాపు పూర్తయిందని తెలిపారు.దోమల నివారణ కార్యక్రమంలో పౌర సంఘాలు కూడా తమకు సహకరించాలని కోరారు

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి





**రాష్ట్ర విద్యాశాఖ కమిటీ సభ్యురాలు జ్యోత్స్నశివారెడ్డి**

**మేడ్చల్,జూన్ 25(సూర్యరేఖ)** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర విద్యాశాఖ కమిటీ సభ్యురాలు జ్యోత్స్న శివారెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలను బుధవారం రాష్ట్ర విద్యాశాఖ కమిటీ సభ్యురాలు జ్యోత్స్న శివారెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతుల వారిగా విద్యార్థుల సంఖ్యను గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను స్థానిక నాయకులు ఉపాధ్యాయులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ప్రభుత్వ పాఠశాలల బలోపేతమునకు కృషి చేస్తుందని తెలిపారు. గతంలో సంఖ్య తక్కువగా ఉందని మూసివేసిన పాఠశాలలను మళ్లీ తెరిపించి మారుమూల గ్రామాల్లో సైతం నాణ్యమైన విద్యను అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరం కిష్టాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించి గురుకుల పాఠశాలలోని సమస్యలను పాఠశాల ప్రిన్సిపాల్ లలితను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య, ప్రధానోపాధ్యాయుడు రమేశ్ నాయుడు గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత,తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ త్రిసభ్య కమిటీ సభ్యులు రెడ్డంగారి నవీన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షుడు గోమారం రమణారెడ్డి,మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాకేష్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీకాంత్, తొంట యాదయ్య,వేముల సత్యనారాయణరెడ్డి, తొంట ప్రభాకర్,తొంట సుధాకర్,నాగార్జున్ రెడ్డి, వేముల రాజిరెడ్డి,పి.నాగరాజు,కె.మహేష్, సీహెచ్. శ్రీనివాస్,వేముల సురేందర్ రెడ్డి,వేముల రంజిత్ రెడ్డి,డి.రాజు,తొంట చిన్న యాదయ్య శంకర్, మండల విద్యాశాఖ సిబ్బంది మల్లేశం శ్రీనివాస్, రమేశ్,తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత తెలంగాణ మా లక్ష్యం,మాతో చేతులు కలపండి





**డ్రగ్స్ మానుకోండి,ఆనదంయ జీవితాన్ని ఆస్వాదించండి.**

**నాంపల్లి,హైద్రాబాద్,జూన్ 25 (సూర్యరేఖ)** అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రోజ్ డేల్ స్కూల్,ఎంఎస్ జూనియర్ కళాశాల సెయింట్ జోసెఫ్ పాఠశాల,వాణి పాఠశాల విద్యార్థులకు యాంటీ డ్రగ్ లో అవగాహన కార్యక్రమం విజయనగర్ కాలనీ డివిజన్‌లోని ఫుట్‌బాల్ మైదానంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆసిఫ్ నగర్ డివిజన్ ఎసిపి విజయ్ శ్రీనివాస్,సౌత్ వెస్ట్ జోన్ అదనపు డిసిపి ఇక్బాల్ సిద్ధిఖీ,మేడిపట్నం పోలీస్ స్టేషన్ అధికారులు హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ...మాదకద్రవ్యాలు యువతను నాశనం చేసే అంటువ్యాధి అన్నారు. మాదకద్రవ్య రహిత తెలంగాణను నిర్మించడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి అని,మాదకద్రవ్య రహిత



తెలంగాణ మా లక్ష్యం – మాతో చేతులు కలపండి అని పిలుపు నిచ్చారు.

# బావిలో పడ్డ 5 ఏళ్ల బాలుడి మృతదేహం లభ్యం









**రాజేంద్రనగర్,జూన్ 25(సూర్యరేఖ)** మైలార్‌దేవ్ పల్లి లక్ష్మీగూడలో జరిగిన విషాద సంఘటన స్థానిక ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది.ఐదేళ్ల బాలుడు ప్రిన్స్ ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి ప్రాణాలు కోల్పోయాడు. బుధవారం ఉదయం విపత్తు ప్రతిస్పందన దళం సిబ్బంది 12 గంటలుగా శ్రమించి బాలుడి మృతదేహాన్ని వెలికితీశారు. బిహార్‌కు చెందిన చంద్రకుమార్ దంపతులు వారికి ముగ్గురు కుమారులు.గత కొన్ని రోజుల క్రితం లక్ష్మీగూడకు పని కోసం వలస వచ్చారు.ఆ కుటుంబం అద్దె ఇంట్లో నివసిస్తూ స్థానికంగా రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు.మంగళవారం మధ్యాహ్నం,ప్రిన్స్ వారి నివాసం సమీపంలో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు బావిలో పడిపోయాడు.స్థానికులు ఈ సంఘటనను వెంటనే గమనించి బాలుడి తల్లిదండ్రులకు పోలీసులకు సమాచారం అందించారు.వెంటనే స్పందించిన పోలీసులు డీఆర్ఎఫ్ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మంగళవారం రాత్రి వరకు పనిచేశారు.రాత్రంతా బావి నుండి నీటిని బయటకు తోడి,బుల్డోజర్స్‌తో బావిని తొవ్వారు.వారి ప్రయత్నాలు బుధవారం ఉదయం ప్రిన్స్ నిర్జీవ మృతదేహాన్ని బావి నుండి వెలికి తీయడంతో ఆపరేషన్ విషాదకరంగా ముగిసింది.అప్పటి వరకు తమ కళ్లెదుటే ఆడుకుంటూ ఉన్న చిన్నారి అంతలోనే విగతజీవిగా మారడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.ప్రిన్స్ మృతితో లక్ష్మీగూడలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి..

**ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత రెడ్డి**

**స్ఫూర్తి కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవ అవగాహన కల్పించిన ఎక్సైజ్ శాఖ పోలీసులు..**



**మేడ్చల్,జూన్ 25 (సూర్యరేఖ)** మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, ఒకసారి మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం చిన్న భిన్నం అవుతుందని మేడ్చల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్లు రాఘవేశ్వర్ రావు,వెంకట్ రెడ్డి,లు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మత్తు పదార్థాల సరఫరా పెరుగుతుందని మత్తు పదార్థాలకు యువత ఆకర్షితులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తుపదార్థాలను సేవించిన వారితో సహవాసం చేసిన కఠిన శిక్షలు ఉంటాయని వివరించారు. యువత మత్తు పదార్థాల వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని చెడువారితో స్నేహం చేయకూడదని హితవుపాలికారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజ్, మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## కృషి వికాస్ సహకారి సమితి లిమిటెడ్ కంపెనీతో టెక్నాలజీ లైసెన్స్ ఒప్పందం..



**రాజేంద్రనగర్,జూన్25(సూర్యరేఖ)**రాజేంద్రనగర్లో భారతీయ వరి పరిశోధన సంస్థ వృద్ధి చేసిన సంకర వరి వంగడం డిఆర్ఆర్ హెచ్ 4 దీని విత్తన ఉత్పత్తికై కృషి వికాస్ సహకారి సమితి లిమిటెడ్ కంపెనీతో టెక్నాలజీ లైసెన్స్ ఒప్పందం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో అగ్రి ఇన్నోవేట్ ఇండియా లిమిటెడ్ సీఈవో డాక్టర్ ప్రదీప్ మాలిక్,కృషి వికాస్ సహకార సమితి లిమిటెడ్ అధినేత డాక్టర్ భారిక్,భారతీయ వరి పరిశోధనా సంస్థ అధినేత డాక్టర్ ఆర్ ఎం సుందరం ఇతర శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులను క్షమాపణ కోరిన కాంగ్రెస్ నాయకుడు

**మంత్రి సమక్షంలో సద్దుమణిగిన వివాదం**



**మందమర్రి,జూన్25(సూర్య రేఖ)** సోషల్ మీడియా వేదికగా జర్నలిస్టులను కించపరుస్తూ ఇటీవల కాంగ్రెస్ నాయకుడు పోస్ట్ చెయ్యడంతో చెలరేగిన వివాదం తీవ్ర దుమారంగా మారిన నేపథ్యంలో కార్మిక,గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ నాయకుడు పైడిమల్ల నర్సింగ్ జర్నలిస్టులకు మంత్రి సాక్షిగా క్షమాపణ చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.బుధవారం సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వివేక్ కారుణ్య నియామకాల పత్రాల పంపిణీ అనంతరం మంత్రి వివేక్ తో పట్టణంలోని జర్నలిస్టులు కాసేపు ముచ్చటించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాచారాన్ని చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర వహిస్తుంటారని,నిర్భయంగా,నిష్పక్షపాతంగా అనేక ఒత్తిడి, నిర్బంధాల మధ్య కలం సైనికులుగా విధులు నిర్వహిస్తున్నామని జర్నలిస్టుల భద్రతకు,పత్రికా స్వేచ్ఛకు భంగం కలగకుండా పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని పాత్రికేయులు కోరారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఏదైనా సమస్య వస్తే నేరుగా నా దృష్టికి తీసుకురావాలని,పార్టీకి నష్టం కలిగించే పని ఎవరు చేసిన సహించేది లేదని స్పష్టం చేశారు. వివాదాలకు తావు లేకుండా నాయకులు,పాత్రికేయులు కలిసికట్టుగా పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.

# వికసిత్ భారత్ అమృతకాలం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి







**'వృక్ష సంరక్షణే' మానవుని అసలైన సంపద..**
**వన సంరక్షణే జనరక్షణ..**
**పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత..**
**రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజభూపాల్ గౌడ్,రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,లు**

**రాజేంద్రనగర్,జూన్25(సూర్యరేఖ)** వికసిత్ భారత్ అమృతకాలం కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజభూపాల్ గౌడ్ రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,లు అన్నారు.ప్రతి ఒక్కరు పర్యావరణ సంరక్షణను దృష్టిలో ఉంచుకొని మొక్కలు నాటాలని వారు పిలుపునిచ్చారు.వికసిత్ భారత్,అమృతకాలం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ ప్రేమావతి పేట్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ 1 అధ్యక్షుడు గోద పాండు యాదవ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజభూఫాల్ గౌడ్,రాజే ంద్రనగర్ నియోజక వర్గం ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,లు హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు వికసిత్ భారత్ అమృతకాలం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటాలన్నారు.మన పర్యావరణాన్ని సంరక్షించేందుకు వృక్ష సంపద ఎంతో అవసరమని వివరించారు.ప్రధాన మంత్రి మోడీ సారధ్యంలో దేశం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని అన్నారు.ప్రతి ఒక్కరూ ప్రధాని సారధ్యాన్ని విశ్వసిస్తున్నారని ఆయన 11 సంవత్సరాలుగా దేశ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని వివరించారు.ప్రతి ఒక్కరికి ఈ విషయాన్ని తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి పనిచేయాలని తెలిపారు. సకల జీవరాశులు,మానవ మనుగడ సాగించడానికి పర్యావరణ పరిరక్షణ ఎంతో ముఖ్యం. ప్రజల్లో అవగాహన పెంచి..ప్రతి గ్రామంలో చెట్లు నాటాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు వై.శ్రీధర్,అసెంబ్లీ కన్వీనర్ పొన్నెమోని మల్లేష్ యాదవ్,కొమురయ్య,చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి,జోగి రవి,ఆడికే రాజు బొమ్మ రాజునర్సింహా వెంకటరమణగుప్తా సంతు గౌడ్,విజయ్ కుమార్ సురేష్ ముదిరాజ్ సుధాకర్ నరోత్తం రెడ్డి,రఘు ముదిరాజ్,భవాని దాస్ ఎడ్లకాడి రవి రామారావు కిరణ్, యాదగిరి వినయ్ నర్సింహా పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమావాస్య రోజు అన్నదానం పవిత్రమైనది





**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**

**రాజేంద్రనగర్,జూన్25(సూర్యరేఖ)** అన్నం పరబ్రహ్మ స్వరూపమని,అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో శ్రేష్టమైనదని మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.ప్రతి నెల అమావాస్యను పురస్కరించు కొని జై పోచమ్మతల్లి ఉమ్మడి దేవాలయం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ప్రతి నెల డివిజన్లో ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు తప్పకుండా నిర్వహించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.జై పోచమ్మ తల్లి ఉమ్మడి దేవాలయంలో 19 నెలల నుండి ప్రతి నెల అమావాస్య దాతల సహకారంతో అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా జరిపారు నీకు టన్నుకు 120 రూపాయలు జీఎస్టీ ఐతుంది. ఉమ్మడి దేవాలయ కమిటీ యువకులు అన్నప్రసాద కార్యక్రమం ప్రతినెల అమావాస్యరోజు మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డినగర్ పోచమ్మ దేవాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...అమ్మవారి దీవెనలతో ప్రతినెల అమ్మవారి పూజా కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి కృపకు పాత్రులయ్యారని వివరించారు.ఆ తల్లి కొలిచేవారికి కొంగు బంగారంగా నిలిచి కోరుకున్న వారి కోరికలు తీర్చే తల్లిగా అమ్మవారికి పసుపు,కుంకు మలుఅర్పించి పూజలు మొక్కలు చెల్లించుకున్నారు.క్రమక్రమంగా కోరుకున్న కోరికలు తీరుస్తుందని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని అన్న ప్రసాద కార్యక్రమంలో మహిళలు యువకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ మేరకు నిర్వాహకులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో కిష్టప్ప లక్ష్మణ్ వెంకటేష్,ఆవుల కృష్ణ శంకర్ మల్లేష్ శేఖర్ నోముల శ్యామ్ యాదవ్ శ్రీశైలం ఉదయ్ కుమార్ రఘు,నరేష్,లింగం, సురేష్ డి.అశోక్ భాగ్యమ్మ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ భవిష్యత్తు కోసం కృషి

### 14 మంది డిపెండెంట్ లకు నియామక పత్రాల పంపిణీ

### కార్మిక,గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



**మందమర్రి,జూన్25(సూర్య రేఖ)** ఏరియాలో సింగరేణి సంస్థ భవిష్యత్తు కోసం కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.బుధవార్ పట్టణంలోని సింగరేణి జిఎం కార్యాలయంలో కారుణ్య నియామకం పొందిన 14 మంది డిపెండెంట్ లకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ..బొగ్గుగని కార్మికులంటే దివంగత కాక వెంకటస్వామికి ఎనలేని ప్రేమ ఉండేదనీ,ఆయన కేంద్ర కార్మిక మంత్రిగా ఉన్న సమయంలో నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను మూసి వేయకుండా అప్పటి ప్రధాన మంత్రి పీవీ నరసింహారావుతో చర్చించి,ఎన్టీపీసీ నుంచి రూ.400 కోట్లు రుణం ఇప్పించి సంస్థను ఆదుకొని,లక్షలాది కార్మిక కుటుంబాలకు బాసటగా నిలిచారని ఆయన గుర్తు చేశారు.సింగరేణి సంస్థ వరుసగా లాభాల బాటలోకి రావడానికి,కార్మికుల క్రమశిక్షణ,కష్టపడి పనిచేయడం ద్వారానే సాధ్యమైందన్నారు. తెలంగాణలోనే అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సంస్థ అభివృద్ధికి కృషి చేయకుండా,కేవలం నిధుల వాడకానికే పరిమితమైందని ఆయన మండిపడ్డారు.సింగరేణిలో కొత్త గనులు,కొత్త ఉద్యోగ అవకాశాలు తీసుకురావడంపై దృష్టి పెడతానని,కేంద్ర ప్రభుత్వం చేపట్టే టెండర్లలో సింగరేణి సంస్థ నేరుగా పాల్గొనగలిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం జి దేవేందర్,ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య,సింగరేణి అధికారులు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పట్టణ బీజేపీ నూతన కమిటీ..



**కామారెడ్డి,జూన్ 25(సూర్యరేఖ)** కామారెడ్డి పట్టణ బీజేపీ నూతన కమిటీని బుధవారం కామారెడ్డి శాసనసభ సభ్యులు వెంకట రమణరెడ్డి ఆదేశాల మేరకు కార్యవర్గం ఎన్నుకొన్నారు.బీజేపీ కామారెడ్డి పట్టణ ఉపాధ్యక్షులుగా చిన్నోళ్ల రజినికాంత్,చిన్నోజి శ్రీనివాస్,గుణేందర్,గంగాధర్,ప్రవీణ్,విజయ్ పాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిలుగా రఘు,రాజగోపాల్, కార్యదర్శులుగా భుమెష్ యాదవ్,ముల్కా శ్రీనివాస్, రంజిత్ గురుమూర్తి రాజు గోవర్ధన్ కోశాధికారిగా మల్లేష్,ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా ఉప్పు లక్ష్మీపతి, ఎస్సీ మోర్చ అధ్యక్షుడుగా రాజేందర్,గిరిజన మోర్చ అధ్యక్షుడుగా వినోద్ బీజేవైఎం అధ్యక్షులుగా బాలే భరత్,మహిళా మోర్చా అధ్యక్షులుగా బాలమని కిషన్ మోర్చా అధ్యక్షులుగా రాజు,మైనారిటీ మోర్చా అధ్యక్షులుగా లతీఫ్,లను నియమిస్తున్నట్టు తెలిపారు.ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తూ,పట్టణంలో పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్



**రాజేంద్రనగర్,జూన్25(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మెట్టు సాయితో కలిసి తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలను రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రజా భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసారు.మత్స్యశాఖకు సంబంధించి,ముదిరాజ్ కులస్థుల సంక్షేమం గురించి పలు విషయాలపై చర్చించారు.

## కాటేదాన్ స్పోర్ట్ కాంప్లెక్స్ పనులను వేగవంతం చేయండి..

**కాటేదాన్ స్పోర్ట్ కాంప్లెక్స్ ను అధికారుల బృందంతో కలిసి పరిశీలించిన జీహెచ్ఎంసీ గ్రేటర్ కమిషనర్ ఆర్వీకర్ణన్**



**రాజేంద్రనగర్,జూన్ 25(సూర్యరేఖ)** గత కొన్ని ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న కాటేదాన్ స్పోర్ట్ కాంప్లెక్స్ పనులను వేగవంతం చేసి,క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని జీహెచ్ఎంసీ గ్రేటర్ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు.ఆయన కాటేదాన్ స్పోర్ట్ కాంప్లెక్స్ పనులను అధికారుల బృందంతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద స్విమ్మింగ్ పూల్‌కు వాటర్ కనెక్షన్ కోసం జలమండలి అధికారులకు కమిషనర్ ఫోన్ చేశారు.వాటర్ కనెక్షన్,షటిల్ బ్యాడ్మింటన్ ఆట స్థలాన్ని పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.పనులు పూర్తయిన వెంటనే వాటిని స్పోర్ట్స్ విభాగానికి అప్పగించాలని అధికారులను ఆదేశించారు.కమిషనర్ వెంట జోనల్ కమిషనర్ వెంకన్న,రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే.రవికుమార్,ఏసి స్పోర్ట్స్ యాదగిరిరావు,జోనల్ ఎస్‌సి మహేశ్వర్‌రెడ్డి,సిఈ రత్నాకర్,ప్రాజెక్ట్ ఈఈ కె.ఎల్ శ్రీనివాస్ ఉన్నారు.

## పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**రామాయంపేట,జూన్25(సూర్య రేఖ)** చేగుంట పట్టణ కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు బుధవారం సందర్శించారు. వారికి చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి పూల బొకేతో స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్లో ఉన్న పలు రికార్డులను,తనిఖీ చేసి సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, రామాయంపేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రాజా గౌడ్,చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి,ఎస్సై 2 బిక్య నాయక్,ఏఎస్సై,సమీయుద్దీన్,హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢం..శుభకార్యాలకు విరామం

## నేటి నుంచి ఆషాఢం ప్రారంభం..

## దక్షిణాయన ప్రవేశం ఈ మాసంలోనే..

## తొలి ఏకాదశితో పండుగలు ప్రారంభం..





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 25(సూర్యరేఖ)** వైశాఖ,జ్యేష్ఠమాసాలు వివాహాలు,గృహప్రవేశాలు, ఉపయనయనాలు వంటి శుభకార్యాలతో కళకళలాడితే ఆషాఢమాసం వాటన్నింటికీ విరామం ప్రకటించే మాసం.ఈ నెల నుంచి ఆషాఢమాసం ప్రారంభం కానుంది.తెలుగు సంవత్సరంలో వచ్చేటు వంటి నాలుగవ నెల ఆషాఢమాసం.ఈ నెలలో పౌర్ణమి రోజు చంద్రుడు పూర్వాషాఢ,ఉత్తరాషాఢ నక్షత్రాలకు దగ్గరలోకి వస్తాడు కనుక దీన్ని ఆషాఢమాసంగా పిలుస్తారు.సంక్రాంతి నుంచి ప్రారంభమైన ఉత్తరాయనం ఈ నెలలో పూర్తయి దక్షిణాయనం ప్రారంభమవుతుంది.సహజంగా ఉత్తరాయనం మానవులకు సంబంధించిన శుభకార్యాలకు దక్షిణాయనం దేవతలకు సంబంధించిన పండు గలకు నెలవని పెద్దలు చెబుతారు.దీంతో ఈ ఆషాఢమాసం నుంచే పండుగలు ప్రారంభమవు తాయి.ఆషాఢ మాసంలో వచ్చేటువంటి శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశి' పర్వదినంగా జరుపుకుంటాం..ఇక ఈ నెలలో వచ్చే పౌర్ణమిని 'గురుపౌర్ణమి'గా పిలుస్తాం..ఈ నెలలోనే తిరుప్పావై రచించిన గోదాదేవి జన్మించింది. ఆషాఢ శుద్ధ చతుర్దశి ఆమె జన్మదినం.వైష్ణవులు దీన్ని పర్వదినంగా పరిగణిస్తారు.ఇక ఈ నెలలో వచ్చే బహుళ చవితిని సంకటహర చతుర్థిగా పిలుస్తారు. ఈ సంకటహర చతుర్థిరోజు విఘ్నేశ్వరునికి గరిక, తెల్ల జిల్లేడు పూలతో పూజచేస్తే సకల శుభాలు కలుగుతాయని తలపెట్టిన కార్యక్రమాల్లో సంకటాలు ఎదురు కావని పురాణాలు చెబుతాయి.ఇక ఆషాఢ బహుళ ఏకాదశిని 'కామద ఏకాదశి'గా పిలుస్తారు.ఆ రోజు పరమేశ్వరుని పూజించడం ఎంతో ప్రాశస్త్యం.ఆ తర్వాత మూడు రోజులకు వచ్చే చతుర్దశి 'మాసశివరాత్రి'.ఈ మాస శివరాత్రి రోజున పరమశివునికి పంచామృతా భిషేకం సకల శుభకరం. ఈ విధంగా చూసిన పుడు ఆషాఢ మాసంలో వివాహాది శుభకార్యాల కు విరామం పలికినప్పటికీ, ఎన్నో విశిష్టమైన పండుగలకు నెలవు ఈ ఆషాఢమాసం.

**-చాతుర్మాస్య దీక్ష..**

ఆషాఢమాసం మొదలు చాలామంది ఆధ్యాత్మిక వేత్తలు చాతుర్మాస్య దీక్షను నాలుగు నెలలపాటు చేపడతారు.అంటే ఆషాఢం,శ్రావణం,భాద్రపదం, ఆశ్వయుజ మాసాల్లో ఈ దీక్ష జరుగుతుంది.ఈ దీక్షా సమయంలో శాకవ్రతం చూస్తూ కేవలం ఆకుకూరలు, కంద,చేమ వంటి వాటితోనే వారు భోజనం చేస్తారు. ఇక ఈ చాతుర్మాస్య దీక్షలో ఒక్కో నెలలో ఒక్కో పదార్థాన్ని తినటం వారు మానేస్తారు.ఆషాఢంలో ఆకుకూరలు,శ్రావణ మాసంలో పెరుగు, భాద్రపద మాసంలో





పాలు,ఆశ్వీయుజం నుంచి కార్తీకం వరకు పప్పుదినుసులను తినరు.ఈ విషయంలోనూ పెద్దలు ఆరోగ్య సూత్రాన్ని మిళితం చేసి ఆధ్యాత్మికతను జోడించారు.ఆషాఢమాసం వానలు పడే కాలం కావడంతో ఈ కాలంలో ఆకుకూరల మీద క్రిమికీటకాలు ఎక్కువగా చేరతాయి.దీంతో ఈ మాసంలో ఆకు కూరలను తినడం మానేస్తారు.ఇక శ్రావణమాసంలో ఎక్కువగా పండుగలు,వ్రతాలు ఉండటం షడ్రసోపేతమైన భోజనం ఉంటుంది కనుక ఎసిడిటీని కలుగజేసే పెరుగును ఈ మాసంలో త్యజిస్తారు.సహజంగా భాద్రపద మాసంలో గేదెలు,ఆవులు ఎదయ్యే కాలం. కనుక ఈ మాసంలో పాలను విడిచిపెడతారు.ఈ విధంగా ఆషాఢమాసం నుంచి చాతుర్మాస్య దీక్షా వ్రతం కూడా ప్రారంభమవుతుంది.

**-పితృదేవతలకు ప్రత్యేక కాలం..**

శుభకార్యాలు జరపడానికి వీల్లేని శూన్యమాసమైన ఆషాఢమాసం పితృదేవతలకు ఎంతో విశేషమైన మాసం.అంటే తల్లిదండ్రులు చనిపోయిన వారు ఈ మాసంలో ఏదేని నది ఒడ్డున తర్పణం చేస్తే ఎంతో మంచిది. పాదరక్షలు,గొడుగు,ఉప్పు వంటివి ఈ మాసంలో బ్రాహ్మణుడికి దానం చేయడం వల్ల మన పితృదేవతలు పుణ్యలోకాలను చేరుకుంటారని పెద్దలు చెబుతారు.ఈ విధంగా చూసినపుడు ఈ ఆషాఢమాసంలో ఎటువంటి శుభకార్యాలు లేకపోయినప్పటికీ,అటు అనేక విశేషమైన పండుగ రోజులు,ఆరోగ్య సంబంధమైన విషయాలు, పితృదేవతా సంబంధమైన కార్యక్రమాలకు ఆషాఢమాసం నెలవుగా చెప్పొచ్చు..

**-గోరింటాకు పండాలి, గోదారమ్మ నిండాలి..**

ఆషాఢమాసంలో గోరింటాకుకు విశేషమైన ప్రత్యేకత ఉంది.ఈ మాసంలో ఆడవాళ్లు కనీసం ఒక్కసారైనా గోరింటాకును పెట్టుకోవాలని పెద్దలు చెబుతారు. సహజంగా ఆషాఢమాసంలో అత్త అల్లుళ్లు,అత్త కొత్త కోడలు ఎదురుపడకూడదని అంటారు.ఈ మాసంలో పడే వర్షాలకు కొత్త కొత్త సూక్ష్మక్రిములు పుడుతూ కొత్త రోగాలను కలుగజేస్తాయి.మాఘమాసంలో అంటే దాదాపుగా ఫిబ్రవరి నెలలో వివాహం అయిన అమ్మాయి,ఈ నెలలో గర్భవతిగా ఉంటుంది కనుక, ఈ సూక్ష్మక్రిములు ఆమెకు కడుపులోని బిడ్డకు హాని చేస్తాయని,ఆమె పుట్టింట్లో తల్లి సంరక్షణలో ఉంటే ఎక్కువగా నీటిలో తడవటం,పనులు చేయడం వంటి శ్రమ లేకుండా విశ్రాంతి తీసుకుని ఆరోగ్యంగా ఉంటుందని ఈ నియమాన్ని పెద్దవాళ్లు పెట్టారు. పెద్దలు ఏ ఆరోగ్య నియమం పెట్టినా దాన్ని ఆధ్యాత్మిక భావంతో జోడించి చెబితే అందరూ ఆచరిస్తారు. అందుకే ఈ నియమానికి కూడా ఆధ్మాత్మికతను పెద్దలు జోడించారు.అదేమిటంటే శ్రీ మహావిష్ణువు సంవత్సరంలో ఆరు నెలలు యోగనిద్రలో ఉంటారు.మరో ఆరునెలలు మెలకువలో ఉంటారు.ఈ ఆషాఢ మాసం నుంచి ఆరు నెలలు ఆయన పాలకడలిలో శేషతల్పంపై శయనిస్తారు.దీంతో ఆషాఢ మాసాన్ని శూన్యమాసం అని పిలుస్తారు.విష్ణుతేజం ఈ నెలలో బాగా తక్కువగా ఉంటుందని ఇటువంటి సమయంలో వైశాఖ,జ్యేష్ఠమాసాల్లో వివాహం అయిన దంపతులు కలవకూడదని ఒక శాస్త్ర నియమంగా పెట్టారు. దీంతో కొత్తగా పెళ్లైన వధువు ఈ మాసంలో పుట్టింటికి చేరుకుంటుంది.పుట్టింట్లో ఎంచక్కా తన తోబుట్టువులతో కలిసి గోరింటాకు పెట్టుకోవటం గతంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలో కనిపించేది. గోరింటాకు యాంటీ బాక్టీరియాగా పనిచేస్తుంది.ఈ కాలంలో ఆడవారి చేతులు,కాళ్లు ఎక్కువగా నీటిలో తడిసి ఆ నీటిలోని బాక్టీరియా వారి చేతుల గుండా, కాళ్లగుండా శరీరంలోకి ప్రవేశించే ప్రమాదం ఉంది. అందువల్ల ఈ మాసంలో గోరింటాకును కాళ్లకు, చేతులకు పెట్టుకోవటం వల్ల బాక్టీరియా బారిన పడకుండా ఉంటారనే ఆరోగ్యసూత్రం ఇందులో ఉంది.

## లింగయ్య స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం..

కార్మిక,గనులశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



**మందమర్రి,జూన్ 25(సూర్యరేఖ)**విద్యాభివృద్ధికి లింగయ్య స్వచ్ఛంద సంస్థ సేవలు ఆదర్శనీయం,అభినందనీయం అని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన గనులశాఖ మంత్రి డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి అన్నారు.బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో దివంగత అసోసియేట్ ప్రొఫెసర్ జి.లింగయ్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి వివేక్ హాజరై విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మరణించినటువంటి తన సోదరుడు లింగయ్య విద్య కోసం చేసిన సేవలను మర్చిపోకుండా అతని సోదరుడు చందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం మరణించిన వ్యక్తులను మననం చేసుకోవడం ప్రేమకు నిదర్శనం అని,సోదరుని జ్ఞాపకాలను మంచిని విద్యార్థులకు తీసుకు వెళుతూ వారికి అండగా వస్తువులను ఉచితంగా అందజేసే సేవా గుణం అతని సోదరుడు చందర్ కు ఉండటం గొప్ప విషయం అని,ఈ సంస్థకు తన సహకారం ఉంటుందని పేర్కొన్నారు అనంతరం ప్రముఖ వేద పండితుడు అనంత ఆచార్యులు ఆశీర్వచనాలు అందజేసి వెంకటేశ్వర స్వామి విగ్రహం వద్ద పూజ చేసిన శాలువతో సత్కరించారు.ఉపాధ్యాయులు కూడా మంత్రిని ఘనంగా సన్మానించారు. లింగయ్య చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మంత్రికి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి రాజలింగు,తహశీల్దార్ సతీష్ శర్మ,స్వచ్ఛంద సంస్థ సభ్యులు రామ్ వెంకటేశ్వర్లు,చిలుముల శ్రీనివాస్, తుంగపండి శంకర్,భీంపుత్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలకు అంతరాయం..



**రామాయంపేట,జూన్25(సూర్యరేఖ)** రామాయంపేట విద్యుత్ సెక్షన్ పరిధిలో గురువారం వివిధ మరమ్మత్రా నిమిత్తం విద్యుత్ సరఫరాలో అం తరాయం అంటుందని ఏడిఈ ఆదయ్య,ఏఈ తిరుపతి రెడ్డి,లు తెలిపారు. 33/11 కేవీ రామాయంపేట సబ్ స్టేషన్ పరిధిలో రామాయంపేట గవర్నమెంట్ హాస్పిటల్ కి సంబంధించిన11కేవీ డెడికేటెడ్ ఫీడర్ కంస్ట్రకషన్ వర్క్బ జరుగుతున్న నిమిత్తం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలోని దామరచెరువు రామాయంపేట ఏజి1,రామాయంపేట పట్టణం -2 లోని వెంకటేశ్వర కాలనీ,గోలిపర్తి,డబుల్ బెడ్ రూమ్స్,ఎస్సీ కాలనీ రామాయంపేట పట్టణం మొత్తం చుట్టూ పక్కల సంబంధిత రైతులు పట్టణ ప్రజలు వినియోగదారు లకు విద్యుత్తులో అంతరాయం ఉంటుంది. కావున ప్రజలు టీజీ ఎస్పీడీసీఎల్ డిపార్ట్మెంట్ కు సహకరించగలరని రామాయంపేట ఏడిఈ ఆదయ్య,ఏఈ తిరుపతి రెడ్డి తెలిపారు. అంతరాయం సమయంలో సిబ్బంది, ఇంజనీర్లతో సహకరించాలన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**రామాయంపేట,జూన్25 (సూర్య రేఖ)** మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో సీఎంఆర్ఎఫ్ క్రింద కాట్రియాల గ్రామానికి చెందిన కట్ట లక్ష్మికి రూ.40 వేలు,మద్ది లక్ష్మీనర్సవ్వకు రూ.33 వేలు, భానోత్ భాస్కర్ కు రూ.39500 మంజూరు అయ్యాయి.ఈ సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సీఎంఆర్ఎఫ్ పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని,దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా సీఎంఆర్ఎఫ్ చెక్కులు వస్తున్నాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలు పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి,రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమ్మరి రమేష్ చారి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నగేష్,ఉపాధ్యక్షులు బాలయ్య ప్రధాన కార్యదర్శులు సిద్ధిరాములు,నరేష్,కోశాధికారి కుమార్ నాయకులు ధ్యాగల సిద్దరాములు మహేందర్ రెడ్డి,కాట్రియాల సిద్దిరాములు ఏల్లం, రాములు బాబు శ్యాములు,జగదీష్,ఎలక్షన్ రెడ్డి పోచయ్య,కిష్టయ్య,శేఖర్,రాజు,కమల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ భవిష్యత్తు కోసం కృషి..

14 మంది డిపెండెంట్ లకు నియామక పత్రాల పంపిణీ..

కార్మిక,గనులశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

**మందమర్రి,జూన్25(సూర్యరేఖ)** ఏరియాలో సింగరేణి సంస్థ భవిష్యత్తు కోసం కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.బుధవారం పట్టణంలోని సింగరేణి జిఎం కార్యాలయంలో కారుణ్య నియామకం పొందిన 14 మంది డిపెండెంట్,లకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ. బొగ్గుగని కార్మికులంటే దివంగత కాక వెంకటస్వామికి ఎనలేని ప్రేమ ఉండేదనీ ఆయన కేంద్ర కార్మిక మంత్రిగా ఉన్న సమయంలో నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను మూసి వేయకుండా అప్పటి ప్రధాన మంత్రి పీవీ నరసింహారావుతో చర్చించి,ఎన్టీపీసీ నుంచి రూ.400 కోట్లు రుణం ఇప్పించి సంస్థను ఆదుకొని, లక్షలాది కార్మిక కుటుంబాలకు బాసటగా నిలిచారని ఆయన గుర్తు చేశారు.సింగరేణి సంస్థ వరుసగా లాభాల బాటలోకి రావడానికి,కార్మికుల క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం ద్వారానే సాధ్యమైంద న్నారు. తెలంగాణలోనే అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.గత పదేళ్ల



బీఆర్ఎస్ పాలనలో సంస్థ అభివృద్ధికి కృషి చేయకుండా,కేవలం నిధుల వాడకానికే పరిమితమైందని ఆయన మండిపడ్డారు.సింగరేణిలో కొత్త గనులు,కొత్త ఉద్యోగ అవకాశాలు తీసుకురావడంపై దృష్టి పెడతానని,కేంద్ర ప్రభుత్వం చేపట్టే టెండర్లలో సింగరేణి సంస్థ నేరుగా పాల్గొనగలిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం జి.దేవేందర్, ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, సింగరేణి అధికారులు,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ.. ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయం



ఈరోజు భారత ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు. ఎమర్జెన్సీ.. ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయం, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్ పార్టీ అని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం లో మాట్లాడుతూ అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తఎందన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిని, ఆ కాలంలో జరిగిన అన్యాయాలను ప్రజలకు గుర్తుచేస్తోంది. ప్రజలు ఆ చీకటి రోజులను మర్చిపోలేదు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30వ తేదీ లోపు జరిపించాలని ఇచ్చిన తీర్పు, ప్రజాస్వామ్యాన్ని అవమానించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక చెంపబెట్టు లాంటిదన్నారు. భారతీయ జనతా పార్టీ తొలి నుంచి ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి ఉంది. 73వ, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు అధికారాలు, నిధులు కల్పించిన ఘనత భారతీయ జనతా పార్టీదే. కానీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో గత 18 నెలలుగా స్థానిక ఎన్నికలు జరపకపోవడం అప్రజాస్వామికమని విమర్శించారు. ప్రజా ప్రతినిధి లేకపోవడం వల్ల గ్రామాల్లో ఎక్కడికక్కడ అభివృద్ధి కుంటు పడింది. కనీస సౌకర్యాలు లేవు. అభివృద్ధి కుంటుపడిం దన్నారు.గతంలో ఉన్న సర్పంచులు స్థానిక ప్రజల ఒత్తిడితో అభివృద్ధి పనులు చేపట్టినా ప్రభుత్వం బిల్లులు చెల్లించకపో వడం వల్ల వారు ఆర్థికంగా నష్టపోయారు. కొందరు తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారు. కాంగ్రెస్‌కు ప్రజాస్వామ్యంపై గౌరవం లేదని, ప్రజా తీర్పును లెక్కచేయని నియంతృత్వ ధోరణితో పనిచేస్తోందని ఇప్పుడు హైకోర్టు తీర్పుతో మరోసారి ప్రజలకు స్పష్టం అయిందన్నారు. భారతీయ జనతా పార్టీ తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని అసమ ర్థతను, వైఫల్యాలను, మోసాలను నిలదీస్తూనే ఉన్నాం.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో కూడిన స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని కుమార్ డిమాండ్ చేసారు.కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా మేలుకుని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం 42% బీసీ రిజర్వేషన్‌ను స్థానిక సంస్థల్లో అమలు చేస్తూ వెంటనే ఎన్నికలు నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఇది సర్పంచ్ ఎన్నికలైనా, ఎంపీటీసీ, జెడ్పీటీసీ లేదా మున్సిపల్ ఎన్నికలైనా కావచ్చు ప్రజాస్వామ్యబద్ధంగా నిలకడగా కొనసాగాలి.ప్రత్యేక అధికారుల ద్వారా వ్యవస్థ నడిపించినా, వారే ప్రజాప్రతినిధులుగా పనులు చూస్తున్నా, ఆ గ్రామాల్లో లేదా పట్టణాల్లో సమస్యలు పరిష్కారమవడం లేదు. ఎన్నికల ద్వారా ఎన్నుకోబడిన నాయకులే ప్రజల కోసం బాగా పనిచేస్తారు. రాజ్యాంగ పుస్తకం పట్టుకుని తిరిగే కాంగ్రెస్ నాయకులు.. అసలైన ప్రజాస్వామ్య పరిరక్షులు అని చెప్పుకుంటున్న మీరు హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనిడిమాండ్ చేసారు..ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చరిత్ర కలిగిన పార్టీది. 50 ఏళ్ల క్రితం విధించిన ఎమర్జెన్సీలో కాంగ్రెస్ పార్టీ ఎలా 21 నెలల పాటు ప్రజలను వంచించిందో దేశం మొత్తం చూసింది.ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన అప్పటి జనసంఘ్ నాయకులు, బిజెపి నాయకులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు జైళ్లకు పోయారు. ఆ తత్వమే ఇప్పుడు తెలంగాణలోనూ కొనసాగుతోంది.భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామ్యం పట్ల పూర్తి నిబద్ధతతో, స్థానిక సంస్థల బలోపేతం కోసం నిరంతరం పోరాడుతోంది. గ్రామీణ అభివృద్ధి కోసం గళమెత్తింది. ఎన్నో పోరాటాల తరువాత ఈ రోజు హైకోర్టు తీర్పు వచ్చింది. తీర్పు ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే 42% బీసీ రిజర్వేషన్ అమలు చేసి, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా నిర్వహించాల్సిందేనని ఎస్.కుమార్ డిమాండ్ చేసారు.

# ఇవాళ్టి నుంచే ఆషాడ బోనాలు



**హైదరాబాద్ :** హైదరాబాద్ లో ఆషాఢ బోనాల సందడి మొదలైంది. తొలిబోనం గోల్గొండ జగదాంబికకు సమర్పించ న్నారు. జూన్ 26 ఆషాఢ మాసం ప్రారంభమవుతుంది.. ఆషాడంలో వచ్చే తొలి గురువారం లేదా ఆదివారం రోజు బోనాల సంబురం ప్రారంభమవుతుంది. ఈ ఏడాది ఆషాఢ మాసం జూన్ 26 గురువారం నుంచి ప్రారంభమవుతోంది. ఈ నెల మొత్తంమీద వచ్చే గురువారం, ఆదివారాల్లో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. ఏటా ఉత్సవాలు ప్రారంభమయ్యేది గోల్కొండ శ్రీ జగదాంబ అమ్మవారి సన్నిధి నుంచే. జూలై 13 ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి కి భక్తులు బోనాలు సమర్పించను న్నారు. జూలై 20న పాతబస్తీ బోనాలు జరుగుతాయి. జూలై 21న జరగనున్న ఘటాల ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తాయి. బోనాల షెడ్యూల్ లో భాగంగా జూన్ 26 గురువారం తొలిపూజ, జూన్ 29 ఆదివారం రెండో పూజ, జూలై 3 గురువారం మూడో పూజ, జూలై 6 ఆదివారం నాలుగో పూజ, జూలై 10 గురువారం ఐదోపూజ, జూలై 13 ఆదివారం ఆరో పూజ, జూలై 17 గురువారం ఏడో పూజ, జూలై 20 ఆదివారం ఎనిమిదో పూజ, జూలై 24 గురువారం తొమ్మిదవ పూజ జరగనుంది.

జూన్ 26 గురువారం గోల్కొండ నుంచి మొదలు

గోల్కొండ జగదాంబిక అమ్మవారికి సమర్పించే మొదటి బంగారు బోనంతో ఆషాఢ మాస బోనాల జాతర ప్రారంభమవుతుంది. మొదటి రోజు లంగర్‌హౌజ్ చౌరస్తా నుంచి తొట్టెల ఊరేగింపు , చోటాబజార్‌లోని ఆలయ పూజారి ఇంటి నుంచి అమ్మవారి విగ్రహం, బంజారాదర్వాజ నుంచి మొదటి బోనం ఊరేగింపు జరుగుతుంది. ఇవన్నీ గోల్కొండ కోటకి చేరుకున్నాక ఆలయం ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి బోనం సమర్పిస్తారు. భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు సప్తమాతృకలకు సమర్పించే బంగారు బోనంలో భాగంగా తొలిబోనం జగదాంబికకు సమర్పిస్తారు. తెలంగాణలో బోనాల ఉత్సవాల్లో భాగంగా ఏటా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మకు కూడా బోనం సమర్పిస్తారు. ఈ ఏడాది జూన్ 29న దుర్గమ్మకు బోనం సమర్పిస్తారు. ఇది రెండో బోనం అవుతుంది. జూలై 3 గురువారం బల్కంపేట అమ్మవారికి బోనం సమర్పిస్తారు..ఇదో మూడో బంగారు బోనం. జూలై 4 శుక్రవారం రోజు జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లికి నాలుగో బంగారు బోనం సమర్పిస్తారు.శుక్రవారం పెద్దమ్మకు చాలా ప్రత్యేకమైన రోజు. జూలై 10 గురువారం రోజు సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారు..ఇది ఐదో బంగారు బోనం. జూలై 15 చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారికి, జూలై 17న లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారికి బంగారు బోనం సమర్పిస్తారు.ఈ ఏడాది బోనాల ఉత్సవాల కోసం తెలంగాణ ప్రభుత్వం 20 కోట్ల నిధులు మంజూరు చేసింది.

# మాదక ద్రవ్య రహిత తెలంగాణను నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**జగిత్యాల :** మాదక ద్రవ్య రహిత తెలంగాణను నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్విని యోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం రోజున హైదరాబాద్లోని నక్లెస్ రోడ్డు జలవిహార్ నుండి పీవీ నరసింహ రావు విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీలో ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ మైనార్టీ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు,అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసి పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు ఎదుర్కొం టున్న ప్రధాన సమస్యలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం ఒకటనీ, మాదకద్రవ్యాల వాడకం ముఖ్యంగా యువతలో రోజురోజుకు విస్తృతంగా వ్యాపిస్తుందనీ, మాదకద్రవ్యాల దుర్విని యోగాన్ని అరికట్టడానికి ప్రభుత్వం అనేక చట్టాలని రూపొందించిదని, మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణకు, కేంద్ర సామాజిక న్యాయం మరియు నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ డ్రగ్ డిమాండ్ రిడక్షన్(ఎన్ఏపిడీడీఆర్) జాతీయ కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించిందనీ,ఈ కార్యాచరణ ప్రణాళిక అమలుకు గాను కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నదనీ,రాష్ట్రంలో డ్రగ్స్ మహమ్మారి నిర్మూలనకు దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్



వ్యక్తుల సాధికారత శాఖ "మిషన్ పరివర్తన" అనే పటిష్టమైన ప్రణాళికను రూపొందించిందనీ మిషన్ పరివర్తన తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో తో కలిసి తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తుందని,"మిషన్ పరివర్తన" కార్యక్రమం క్రింద తెలంగాణ రాష్ట్రములో నలుమూలల వివిధ అవగాహనా కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడం కోసం (66) కమ్యూనిటీ ఎడ్యుకేటర్స్ నియమించబడ్డారనీ,ఇప్పటివరకు 3954 పాఠశాలలు/కళాశాలలో మరియు 494 గ్రామాలలో 2956అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయని,ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా 2,07,232 మందికి మత్తు ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం జరిగిందనీ,తెలంగాణలో అబ్జర్వేషన్ హోమ్ పిల్లల సంక్షేమం కోసం ప్రప్రథమంగా ప్రభుత్వ నిర్వహిత డీ-అడిక్షన్ సెంటర్ ప్రారంభం కావడం గర్వకారణమని, దీని ద్వారా మాదక ద్రవ్యాలకు బానిసైన పిల్లల కుటుంబాలకు అవగాహన పెంచడం,పిల్లల పునరావాసంలో కీలక పాత్ర పోషించడానికి మార్గదర్శకతను అందిస్తున్నారనీ,త్వరలోనే ఈ డీ-అడిక్షన్ సెంటర్ లను అన్ని అబ్జర్వేషన్ హోమ్ లలో ఏర్పాటు చేయడానికి కృషి చేయడం జరుగుతుందనీ,అలాగే (4) కేంద్ర జైళ్లలో చెర్లపల్లి, నిజామాబాద్, హైదరాబాద్ (చంచల్గూడ), సంగారెడ్డి లోని జైళ్లలో డీ-అడిక్షన్ సెంటర్లు త్వరలోనే ఏర్పాటు చేయబోతున్నామనీ, మాదక ద్రవ్యాలకు బానిసలైన వారికి చికిత్స అందించడం కొరకు త్వరలోనే 23 జిల్లాల్లోని జిల్లా ఆసుపత్రులలో చికిత్సా కేంద్రాలు త్వరలో స్థాపించనున్నామని,మాదకద్రవ్యాల దుర్వినియోగం పై సమాజంలో అవగాహన పెంచేందుకు మొట్ట మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రములోని 33 జిల్లాలో వారం రోజుల పాటు అనగా 20 జూన్ నుండి 26 జూన్ వరకు వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,ఈ అంతర్జాతీయ దినోత్సవం విజయవంతము చేయుటకు జిల్లా కలెక్టర్లు లందరు పోలీసు శాఖ,ఎక్సైజ్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ,విద్యాశాఖ, కమ్యూనిటీ ఎడ్యుకేటర్స్ డి-అడిక్షన్ సెంటర్ల సమన్వయముతో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,యువత మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులుగా మారకుండా, తమ లక్ష్యాలను సాధించడంలో నిమగ్నమై, మాదక ద్రవ్య రహిత తెలంగాణను నిర్మించడంలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

## కార్మిక శాఖ మంత్రి ఏఐటియుసి మందమర్రి జీఎం ఆఫీస్ పిట్ కమిటీ చిరు సత్కారం



**బెల్లంపల్లి,జూన్25(సూర్య రేఖ)** మందమర్రి కారుణ్య నియామక పత్రాల అందజేత కార్యక్రమం సందర్భంగా కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మందమర్రి జీఎం ఆఫీస్‌కి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక మంత్రి కారుణ్య నియామకాలుగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ,బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్ పాల్గొన్నారు.మొట్టమొదటిసారి కార్మిక శాఖ మంత్రి జీఎం ఆఫీస్‌ను సందర్శించిన సందర్భంగా పిట్ కమిటీ వారు మంత్రివర్యులను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సత్కార కార్యక్రమంలో జీఎం ఆఫీస్ స్ట్రక్చర్ కమిటీ సభ్యులు సి.వి.రమణ,పిట్ కమిటీ సభ్యులు బింగి సత్యనారాయణ,అనంతలక్ష్మి,తోకల జ్యోతి రమ్యసుధ, సుమలత జలధి లక్ష్మణ్,లక్కాకుల శ్రీనివాస్,ఇనుముల రాములు తదితరులు పాల్గొన్నారు.

## వెంటనే స్థానిక సంస్థ ఎన్నికలు జరపాలి

**సికింద్రాబాద్ :** బీసీల కోటా నిర్ణయించకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడం పై ప్రభుత్వం సమాధానం చెప్పాలని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ సూటిగా ప్రశ్నించారు. రాజకీయాలకు ఆస్కారం లేకుండా మీనమేషాలు లెక్కపెట్టకుండా వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే స్థానిక సంస్థలు మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ లలో పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఓల్డ్ బోయిన్ పల్లి పరిధిలోని ఆర్ఆర్ నగర్, హెచ్ఏఎల్ కాలనీతో పాటు ఇతర కాలనీలలో ఎంపీ ఈటల రాజేందర్ పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీవాసులతో సమావేశమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్లోని అనేక ప్రాంతాలలో గత 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ప్రజలకు హైడ్రా నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదని అన్నారు. హైడ్రా చేస్తున్న పనులు కొన్ని హర్షణీయమైనప్పటికీ పేదలకు హాని చేయకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ నాయకులు తిరుపతి యాదవ్, సంతోష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత ను పాటించాలి జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**జగిత్యాల :** ప్రస్తుతం వర్షాకాలం దృష్టి లో ఉంచుకొని పాఠశాల ఆవరణలో పరిశుభ్రత ను పాటించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ విద్యా శాఖ అధికారులు సూచించారు. బుధవారం జిల్లా లోని కొడిమ్యాల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సంధర్భంగా పాఠశాలలో పరిశీలించి పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. తప్పనిసరిగా పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, శుభ్రంగా ఉంచాలని అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని, గ్యాస్ పొయ్యి మీదనే చేయాలని వంట సరుకులను ఎప్పటికప్పుడు నాణ్యతను పరిశీలించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్ వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ కు ఆదేశాలు జారీ చేశారు . పాఠశాలలోని తొమ్మిదవ తరగతిలోని హిందీ సబ్జెక్టును బోధించే ఉపాధ్యాయుల విధానము విద్యార్థులకు బోధించే విధానంను విద్యార్థులతో కూర్చొని పరిశీలన చేశారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్ లో కూరగాయల మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు.ఆనంతరం మండలం కేంద్రంలోని అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల పనులనుపరిశీలించిన జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా బేస్మెంట్ లెవెల్ చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డిఈవో రామ్, ఎంపీడీవో స్వరూప, ఎమ్మార్వో కిరణ్ కుమార్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

శ్యామ్ రాజ్,నవీన్,రామచంద్రం, సుప్రియ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## బార్ కౌన్సిల్ చైర్మన్‌ను సన్మానించిన నోటరీ అడ్వకేట్ల సంఘం

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని నోటరీ అడ్వకేట్ లకు బార్ కౌన్సిల్ అండగా నిలుస్తుందని తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ ఎ.నరసింహారెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ ప్రాక్టీసింగ్ నోటరీ అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ గంజి యాదగిరి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు హై కోర్టులోని బార్ కౌన్సిల్ కార్యాలయంలో చైర్మన్ తోపాటు వైస్ చైర్మన్ కే. సునీల్ గౌడ్, కార్యదర్శి వి.నాగలక్ష్మి లను కలిసారు. కృతజ్ఞతపూర్వకంగా ముగ్గురిని శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా తానా రాష్ట్ర అధ్యక్షుడు గంజి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో ప్రాక్టీస్ చేస్తున్న నాలుగువేల మంది నోటరీ అడ్వకేట్ల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని అన్నారు. కొద్దిరోజుల క్రితం తాము వినతిపత్ర రూపంలో పలు సమస్యలను బార్ కౌన్సిల్ కు సమర్పించడం జరిగిందని అన్నారు. అందుకు సమ్మతించి తమకు న్యాయం చేసిన బార్ కౌన్సిల్ చైర్మన్, వైస్ చైర్మన్, కార్యదర్శిలను సన్మానించి కృతజ్ఞతలు తెలిపామని అన్నారు. భవిష్యత్తులో కూడా బార్ కౌన్సిల్ తమకు అండగా నిలుస్తుందని ఆశిస్తున్నామని గంజి యాదగిరి అన్నారు.ఈ కార్యక్రమంలో నోటరీ అడ్వకేట్ల సంఘం గౌరవ అధ్యక్షుడు గోలి దేవేందర్ బాబు, కార్యదర్శి మాయబ్రహ్మ నరసింహ, కోశాధికారి ఏబి.నర్సింగ్ రావు, కార్యవర్గ సభ్యులు కే మురళీధర్, ఎం.ఎం.బేగ్, కే.నరసింహారావు, కుమనన్ బలరాం, ఎం.వెంకటేశ్వర్లు, పి సతీష్, సుదర్శన్ చారి, కే. సత్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి


**హైదరాబాద్ :** ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థుల కోసం సంక్షేమ హాస్టల్ లు ఏర్పాటు చేసి విద్యనందిస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వి నియోగం చేసుకొని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్లో ఉంటూ పాఠశాలలో వి ద్యను అభ్యసిస్తూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆకాంక్షించారు. తెలం గాణ సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యాన గర్ బిసి భవన్ లో టిఎస్ఎస్ఏ వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్ అధ్యక్షతన రాష్ట్రస్థాయి సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న వసతులతో కూడిన పోస్టర్ ను ఆర్ కృష్ణయ్య ఆవిష్కరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దాదాపు 120 బీసీ కాలేజ్ హాస్టల్స్, 64 ఎస్సీ, 20 ఎస్టీ హాస్టల్స్ ఉన్నాయని తెలిపారు. చదువుకునే బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వం హాస్టల్ సౌకర్యం ఉచితంగా ఏర్పాటు చేశారన్నారు. పోషక విలువలతో కూడిన సన్న బియ్యం రుచికరమైన ఆహారం అందిస్తుందని పేర్కొన్నారు.ఉందన్నారు.



# చిరు-నాగ్‌తో మల్టీస్టారర్.. ఇలా మిస్ అయింది!

టాలీవుడ్ సీనియర్ హీరోలు చిరంజీవి, నాగార్జున ఎంత మంచి స్నేహితులో అందరికి తెలిసిందే. ఇరు కుటుంబాల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పండుగ సమయంలో లేదా ఏదైనా శుభకార్యం జరిగితే ఫ్యామిలీతో కలిసి హాజరవుతుంటారు. కెరీర్ పరంగానే కాకుండా వ్యాపార పరంగానూ ఒకరికొకరు సహాయం చేసుకుంటారు. అంతా క్లోజ్‌గా ఉండే ఈ ఇద్దరు..ఇప్పటి వరకు కలిసి నటించకపోవడం గమనార్హం. వీరిద్దరి కలయికలో ఓ సినిమా వస్తే బాగుటుందని అటు అక్కినేని ఫ్యాన్స్‌తో పాటు ఇటు మెగా అభిమానులు కూడా కోరుకుంటున్నారు. అయితే గతంలోనే వీరిద్దరు కలిసి ఓ సినిమా చేయాల్సింది. కానీ చివరి నిమిషంలో అది ఆగిపోయిందట. ప్రముఖ దర్శకుడు ఈవీవీ సత్యనారాయణ..చిరు, నాగ్‌లతో ఓ సినిమా ప్లాన్ చేశాడట. వీరిద్దరికి ఉన్న స్టార్ ఇమేజ్ దృష్ట్యా.. భారీ బడ్జెట్‌తో సినిమాను తీయాలని భావించాడట. అయితే దానికి తగ్గట్టుగా కథ సెట్ కాకపోవడంతో అది కార్యరూపం దాల్చలేదు. ఆ తర్వాత కూడా పలువురు దర్శకుడు వీరిద్దరితో సినిమా చేసేందుకు ప్లాన్ చేశారు.అయితే సరైన కథ దొరకపోవడంతో చిరంజీవి, నాగార్జున ఇప్పటివరకు కలిసి నటించలేదు. ఆ మధ్య అనిల్ రావిపూడి కూడా వీరిద్దరితో కలిసి సినిమా చేస్తాడనే రూమర్ వినిపించింది. చిరంజీవితో తీయబోయే సినిమాలో నాగార్జున కూడా నటిస్తాడని వార్తలు వచ్చాయి. కానీ అదంతా ఒట్టి పుకారే అని తేలిపోయింది. సరైన కథ రావాలే కానీ కలిసి నటించడానికి తాము రెడీ అని చిరు, నాగ్ ఎప్పటి నుంచో చెబుతున్నారు. కానీ మన దర్శక-రచయితలే వారిని మెప్పించే కథలను సిద్ధం చేయడం లేదు. మరి వారిద్దరు మెచ్చే కథ ఏ దర్శకుడు తీసుకొస్తాడో..అసలు చిరు-నాగ్ కాంబినేషన్‌లో సినిమా వస్తుందో రాదో చూడాలి.

# మరో ఓటీటీలో పెళ్లి కాని ప్రసాద్



సప్తగిరి, ప్రియాంకశర్మ జంటగా నటించిన చిత్రం పెళ్లికాని ప్రసాద్. ఈ ఏడాది మార్చి 21న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఓటీటీలో సందడి చేస్తోంది. ఈ సినిమాకు అభిలాష్‌రెడ్డి గోపిడి దర్శకత్వం వహించారు. ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఇప్పటికే ఓటీటీలో అందుబాటులో ఉన్న ఈ చిత్రం.. ఈ రోజు నుంచి మరో ఓటీటీకి వచ్చేసింది. తాజాగా అమెజాన్ ప్రైమ్‌లోనూ అందుబాటులోకి వచ్చింది. ఇంకెందుకు ఆలస్యం పెళ్లి కాని ప్రసాద్ సినిమాను చూసి ఓటీటీలో ఎంజాయ్ చేయండి. ఈ మూవీని కె.వై.బాబు, భానుప్రకాశ్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల సంయుక్తంగా నిర్మించారు. ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులకు వినోదం అందించనుంది.


'పెళ్లికాని ప్రసాద్' కథేంటంటే..?

ప్రసాద్(సప్తగిరి) కి 38 ఏళ్లు. మలేషియాలో మంచి ఉద్యోగం.. భారీ జీతం. అయినా ఆయనకి పెళ్లి కాదు. దానికి ఒక కారణం వాళ్ళ నాన్నే(మురళీధర్). రెండు కోట్ల కట్నం ఇచ్చే అమ్మాయినే చేసుకోవాలని కండిషన్ పెడతాడు. చివరకు ఓ సంబంధం సెట్ అయి ప్రసాద్ ఇండియాకు తిరిగి వస్తాడు. అయితే ఆ సంబంధం క్యాన్సిల్ అవుతుంది. కట్ చేస్తే... ప్రియా(ప్రియాంక శర్మ) ఎప్పటికైనా పెళ్లి చేసుకుని విదేశాల్లో సెటిల్ కావాలనుకుంటుంది. ఆమెతోపాటు అమ్మ నాన్న లను, బామ్మను కూడా విదేశాలకు తీసుకెళ్లాలనుకుంటుంది. ప్రియ ఫ్యామిలీ మొత్తం ఓ ఎన్నారై సంబంధం కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రసాద్ గురించి తెలిసి.. ఫ్యామిలీ మొత్తం డ్రాప్ చేసి పెళ్లి చేయిస్తారు. పెళ్లి తర్వాత ప్రసాద్ ఇండియాలోనే ఉండాలనుకుంటాడు. ఈ విషయం ప్రియకి తెలిసిన తర్వాత ఏం జరిగింది? అసలు ప్రసాద్ పెళ్లి తరువాత ఇండియాలోనే ఎందుకు ఉండాలనుకున్నాడు? పెళ్లి తర్వాత ప్రసాద్‌కి ఎదురైన సమస్యలు ఏంటి? విదేశాలకు వెళ్లాలనుకున్న ప్రియ ఫ్యామిలీ కోరిక నెరవేరిందా? లేదా? అనేదే తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



# కూలీకి మొదటిసారి నెగిటివిటీ వచ్చింది

సూపర్ స్టార్ రజనీకాంత్, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కలయికలో రూపొందుతున్న కూలీకి ఎంత హైప్ ఉందో చెప్పనక్కర్లేదు. పూర్తి స్థాయి టీజర్ రాకముందే అంచనాలు ఎక్కడికో వెళ్లిపోయాయి. నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్ పాత్రలు ఓ రేంజ్ లో ఊరిస్తున్నాయి. అనిరుధ్ రవిచందర్ సంగీతం గురించి తెలిసిందే. ఇంత భీభత్సమైన బజ్ ఉన్న టైంలో కూలీకి మొదటిసారి నెగటివిటీ కనిపిస్తోంది. హిందీ టైటిల్ ని మజ్దూర్ గా నిర్ణయించడం ఈ ప్రతికూలతకు కారణం. ఎప్పుడో యాభై అరవై సంవత్సరాల క్రితం దిలీప్ కుమార్ లాంటి సీనియర్లు వాడుకున్న అవుట్ డేటెడ్ పేరని ఫ్యాన్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కూలీలో ఉన్న పవర్ ఫుల్ సౌండింగ్ మజ్దూర్ లో లేదు. అయితే దీనికి తెరవెనుక కారణాలు ఉన్నాయట. అమితాబ్ బచ్చన్ నటించిన ఎవర్ గ్రీన్ క్లాసిక్ కూలీ 1981లో వచ్చింది. దీని షూటింగ్ లోనే బిగ్ బి తీవ్రంగా గాయపడటం, దేశవ్యాప్తంగా జనాలు పూజలు ప్రార్ధనలు చేయడం అప్పట్లో సంచలనం. దానికి తగ్గట్టే సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది. టైటిల్ హక్కులు నిర్మాత తన వద్దే అట్టిపెట్టుకున్నారని ముంబై రిపోర్ట్. తర్వాత గోవిందా కూలి నెంబర్ 1, వరుణ్ ధావన్ కూలి నెంబర్ 1 వచ్చాయి కానీ వట్టి కూలీగా హిందీలో సినిమాలు రాలేదు. తెలుగులో యాక్షన్ కింగ్ అర్జున్, రియల్ స్టార్ శ్రీహరి వేర్వేరుగా చేశారు. సో కాపీ రైట్స్ సమస్య వల్లే కూలిని మజ్దూర్ గా మార్చాల్సి వచ్చిందని ఇన్ సైడ్ టాక్. రీజన్స్ ఏమైనా పాజిటివ్ హైప్ మీద ఈ మార్పు ప్రభావం చూపించేలా ఉంది. అసలే ఆగస్ట్ 14 జూనియర్ ఎన్టీఆర్ - హృతిక్ రోషన్ వార్ 2 విడుదలవుతోంది. దాన్ని తట్టుకుని ఉత్తరాది రాష్ట్రాల్లో థియేటర్లను సంపాదించడం కూలికి పెద్ద టాస్క్. అలాంటిది ఈ టైంలో టైటిల్ ఛేంజ్ చేయడం పట్ల మూవీ లవర్స్ అసంతృప్తి ఎక్స్ వేదికగా కనిపిస్తోంది. ఇదంతా ఎలా ఉన్నా తన స్టైల్ లో కనక లోకేష్ కనగరాజ్ మెప్పిస్తే మాత్రం వసూళ్ల సునామి ఖాయం. ట్రైలర్ వచ్చాక కొంత క్లారిటీ వస్తుంది. అప్పటిదాకా ఎదురు చూడాల్సిందే.



# రూ.100 కోట్ల క్లబ్‌లో శేఖర్ కమ్ముల 'కుబేర'

విలక్షణ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన కుబేర చిత్రం బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది. ఇప్పటికే రూ.80 కోట్లు వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం తాజాగా రూ.100 కోట్ల క్లబ్‌లోకి చేరింది. స్టార్ హీరో ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించగా.. ఏషియన్ అధినేత సునీల్ నారంగ్ ఈ సినిమాను నిర్మించాడు. విడుదలైన మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.80 కోట్ల మార్క్ దాటిన ఈ చిత్రం 5 రోజుల్లో రూ.100 కోట్ల మార్క్‌ను అందుకుంది. ఈ సందర్భంగా చిత్రబృందం కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. సముద్ర గర్భంలో నిక్షిప్తమై ఉన్న లక్షల కోట్ల ఖరీదు చేసే ఆయిల్ నిక్షేపాలపై ప్రముఖ పారిశ్రామికవేత్త నీరజ్(జిమ్ సర్ఫ్) కన్ను పడుతుంది. ప్రభుత్వాన్ని కొని అయినా సరే.. ఆ అయిల్ నిక్షేపాన్ని సొంతం చేసుకోవాలని ప్రయాత్నాలు మొదలుపెడతాడు నీరజ్. ప్రభుత్వ పెద్దలను లక్ష కోట్లు ఎర వేయడంతో.. వాళ్లు నీరజ్‌కు సముద్రాన్ని రాసిస్తారు. ఆ లక్షకోట్ల నల్ల ధనం ప్రభుత్వ పెద్దలకు చేరాలంటే ముందు అది వైట్ మనీగా మారాలి. అలా మార్చగల ఒకేఒక్క వ్యక్తి సీబీఐ ఆఫీసర్ దీపక్(అక్కినేని నాగార్జున). కొందరి కుట్రల వల్ల అన్యాయంగా జైలు శిక్ష అనుభవిస్తున్న దీపక్‌ను ఈ విషయంలో సాయం కోరతాడు నీరజ్. జైలు నుంచి విడిపించడమే కాక, కావాల్సినంత డబ్బు కూడా ఇస్తామనడంతో.. స్వతహాగా నిజాయితీ పరుడైన దీపక్.. కుటుంబం కోసం నీరజ్‌తో తప్పక చేయి కలుపుతాడు. ఈ క్రమంలో జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో నాలుగు బినామీ ఖాతాలలో లక్ష కోట్లు బదిలీ చేయాలని ప్లాన్ చేస్తారు. దాని కోసం నలుగురు బెగ్గర్లను సెలక్ట్ చేస్తారు. వారిలో దేవ(ధనుష్) ఒకడు. మరి దీపక్ ప్లాన్ వర్కవుట్ అయిందా? అసలు ఈ కథలో దేవా పాత్ర ఏంటి? దేవాకూ, దీపక్‌కూ మధ్య సంబంధం ఏంటి? పారిశ్రామిక వేత్త నీరజ్ ప్రయత్నం సఫలమైందా? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.

# హార్దిక్ పాండ్యాతో రిలేషన్‌పై పెదవి విప్పిన ఈశా గుప్తా..!



క్రికెటర్ హార్దిక్ పాండ్యాతో రిలేషన్‌పై బాలీవుడ్ నటి ఈషా గుప్తా క్లారిటీ ఇచ్చింది. ఇద్దరూ ప్రేమలో ఉన్నట్లుగా వార్తలు వచ్చాయి. తాజాగా సిద్ధార్థ్ కన్నన్ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈషా గుప్తా తన వ్యక్తిగత జీవితంపై మాట్లాడుతూ స్పష్టతనిచ్చింది. కొంతకాలం ఇద్దరం మాట్లాడుకున్నామని.. కానీ, డేటింగ్ చేస్తున్నట్లు అనుకోలేదని చెప్పింది. కొద్దినెలల పాటు మధ్య మాటలు సాగాయని.. బహుశా ఇది జరుగుతుందేమో, జరగదేమో అన్న దశలో ఉండేవాళ్లమని.. మేం డేటింగ్ దశకు చేరుకోకముందే అది ముగిసిపోయిందని చెప్పారు. దాన్ని డేటింగ్ చెప్పలేమని.. ఒకట్రెండు సార్లు కలిశామని.. ముందే చెప్పినట్లుగా.. కొన్ని నెలల పాటు మాట్లాడుకున్నామని.. ఆ తర్వాత అది ఆగిపోయిందని వివరించారు. నిజంగానే వారిద్దరి మధ్య సంబంధం ఏర్పడే అవకాశం ఉందా? అన్న ప్రశ్నకు ఈశా స్పందిస్తూ.. బహుశా జరిగి ఉండేదేమోనని.. అనుకున్నంత వేగంగా విషయాలు ముందుకు సాగలేదని చెప్పారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,